# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 20, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు


## ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతులు



16లో.. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



# బ్లాక్ మనీ వైట్ కోసం భూముల కొనుగోలు

ఎంత ధర అయిన కొనేస్తారు

ట్యాక్స్ చెల్లించకుండా ఉండేందుకు భూముల కొనుగోలు

సామాన్యుడి సొంతింటి కల నెరవేరేనా..

**కరీంనగర్,ప్రభాతవార్త:** సొంతిల్లు అనేది ప్రతి ఒక్కరి కల...నేడు ఆ కల కలగానే మిగిలిపోతుంది... పేద,మధ్య తరగతి ప్రజలకు ఇల్లు కోసం స్థలం కొనుగోలు చేయడం ఒక ఎత్తు అయితే ఇంటి నిర్మాణం పెను సవాలుగా మారుతుంది..ఎందుకు ఈ విపత్కర పరిస్థితులు నెలకొన్నాయి అని ప్రతి ఒక్కరూ ఆలోచిస్తున్నారు...ఒకప్పుడు 4 లేదా 5 గుంటల్లో ఇల్లు నిర్మించుకునే పరిస్థితులు ఉండేవి..కానీ ప్రస్తుతం అందుకు భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి..ఒక గుంట స్థలం కొనుగోలు చేయాలంటే జిల్లా కేంద్రంలో ఒక గజం రేటు 50 వేల పైచిలుకు పైగా పలుకుతుంది అంటే ఒక గుంటకు 60 లక్షల పైమాటే..కరీంనగర్ జిల్లా కేంద్రానికి చుట్టూ పక్కల ఉన్న ప్రాంతాల్లో గజానికి 35000/ రూపాయల పైచిలుకు..

2 లో..



# తెలంగాణ-చత్తీస్‌ఘడ్ సరిహద్దుల్లో పోలీసుల హై అలర్ట్..



2 లో..

**జమ్మికుంటప్రజుజురాబాద్, ప్రభాతవార్త:** చత్తీస్‌ఘడ్, మహా రాష్ట్ర, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సరిహద్దులలో గత సంవత్సర కాలంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ కగార్ పేరుతో దండకారణ్యాలను జల్లెడ పడుతుండడంతో మావోయిస్టు పార్టీకి చెందిన కేంద్ర, రాష్ట్ర స్తాయి నేతలతో పాటు దళాల నేతలు, దళ సభ్యులు ఇప్పటికే అనేక ఎన్‌కౌంటర్‌లలో వందల సంఖ్యలలో మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.

చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో బిఎస్‌ఎఫ్, డిఆర్జి, బస్తర్ ఫైటర్స్, స్పెషల్ పార్టీ పోలీస్ బలగాలు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి, నిత్యం డ్రోన్ కెమెరాల సహాకారంతో మావోయిస్టుల కదలికలను ఎప్పటికప్పుడు చీమ చిటుక్కుమన్న గుర్తిస్తుండడంతో, దండకారణ్యంలో మావోయిస్టుల జీవనం ఆగమ్య గోచరంగా మారిపోయింది. ఆరణ్యం నుండి మైదాన ప్రాంతాలకు మావోయిస్టులు జారుకుంటున్నారన్న పోలీస్ ఇంటలిజెన్స్ వర్గాల సమాచారంతో, గత రెండు రోజులుగా వందలాది మంది స్పెషల్ పార్టీ పోలీస్ బలగాలు చత్తీస్‌ఘడ్, తెలంగాణ రాష్ట్రాల సరిహద్దులలో ఒక్కసారిగా హై అలర్ట్ ప్రకటించి, మావోయిస్టుల కదలికలను..

# ఇసుక అక్రమణపై ఉక్కు పాదం..



2 లో..

గోదావరి పరివాహ ప్రాంతాల్లో ఎక్కువ అక్రమ రవాణా

ఇసుక అక్రమ రవాణా అమ్మకాలపై ప్రభుత్వం సీరియస్

జిల్లాలో ఐదు ప్రాంతాలలో ప్రభుత్వ పరంగా ఇసుక అమ్మకాలు

తాసిల్దార్ అనుమతితో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక ఉచితం

జిల్లాలో మూడు చెక్ పోస్టుల ఏర్పాటు

జిల్లాలో ఇసుక అక్రమ రవాణా అమ్మకాల కట్టడికి ll టాస్క్ ఫోర్సు టీం లో ఏర్పాటు

ఇకనుండి ఇసుక అక్రమ రవాణా చేస్తే ఇసుక దొంగతనం కేసులు నమోదు

ఇసుక దొంగతనాన్ని సీరియస్ గా తీసుకుంటున్న జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** ప్రభుత్వం ఇసుక అక్రమ రవాణా అమ్మకాలు జరిపిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు రావడంతో జిల్లాలో ఇసుక అక్రమ రవాణా , రీచ్ ల ఏర్పాటు అమ్మకాలపై జిల్లా యంత్రాంగం ఉక్కు పాదం మోపింది. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఇసుక అక్రమంగా తరలించ వద్దని రీచ్లు ఏర్పాటు చేయవద్దని అమ్మకాలు జరపవద్దని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ల ను ఆదేశించారు.

## తెలంగాణ-చత్తీస్‌ఘడ్ సరిహద్దుల్లో
# పోలీసుల హై అలర్ట్..

మొదటి పేజి తరువాయి..

ఉన్న ప్రాంతాలలో భారీ ఎత్తున కుంబింగ్ చేపట్టినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. చత్తీస్‌ఘడ్ బస్తర్ ఐజి పి సుందర్‌రాజన్ ఆధేశాల మేరకు పెద్ద ఎత్తున పోలీస్ బలగాలు వచ్చి, పోయే వాహానాలను క్షుణంగా తనిఖీ చేస్తున్నారు. కొత్త వాళ్లు కనిపించిన అనుమానం వచ్చిన వారిని అదుపులోకి తీసుకుని, పోలీసులు వారి పూర్తి వివరాలు అడిగి తెలుసుకుంటున్నట్లు సమాచారం. దండకారణ్యం నుండి ఉత్తర తెలంగాణ ప్రాంతం నుండి మావోయిస్టు బలగాలు మైదాన ప్రాంతాలకు తరలివస్తున్నట్లు పోలీసులకు పక్కా సమాచారం ఉండడంతో, పోలీసులు ఒక్కసారిగా అప్రమత్తమైనట్లు తెలుస్తుంది. ఇది ఇలా ఉండగా, తెలంగాణ ప్రాంతంలోని పలు ప్రాంతాలలో ఈ నెల 20,21వ తేదిలలో రాడికల్ స్టూడెంట్ యూనియన్ (ఆర్ఎస్‌యు) 5దశాబ్దాలు పూర్తి చేసుకుని అడుగెడిన తరుణంలో, పూర్వం ఆర్ఎస్‌యులో పనిచేసిన నేతలు, ఇందులో భాగంగా 20,21 వ తేదిలలో హైద్రాబాద్ నగరంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పూర్వ విద్యార్థుల సభలు జరుగుతున్నట్లు ఈ సభలకు రాష్ట్ర నలుమూలాల నుండి పలువురు హాజరవుతున్నట్లు తెలుస్తుంది. మావోయిస్టు ఉద్యమంలో ఇప్పటికే కేంద్ర నాయకులు, రాష్ట్ర నాయకులు ఎన్‌కౌంటర్‌లలో మృతి చెందడం, మరికొంత మంది లొంగిపోవడం, ఇంకొంత మంది బయ్యాపు సమ్మిరెడ్డి, కత్తుల సమ్మయ్య, జడల నాగరాజు వంటి నేతలు ఉద్యమాన్ని టార్గెట్ చేయడంతో పార్టీకి విఘాతం కలిగింది. ప్రస్తుత మావోయిస్టు ఉద్యమంలో కరీంనగర్ పాత జిల్లా నుండి పుల్లూరి ప్రసాద్‌రావు, వేణు, కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేష్‌లతో పాటు మరో నలుగురు నేతలు ఉద్యమంలో ఉన్నట్లు ఇంటలిజెన్స్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఉత్తర తెలంగాణ ప్రాంతంలో పార్టీలో ఊపిరి పోయడానికి మావోయిస్టు నేతలు మైదాన ప్రాంతాలకు వలసవచ్చే అవకాశాలు ఉన్నట్లు పోలీస్ ఇంటలిజెన్స్ వర్గాలు పేర్కొంటున్నాయి.

## బ్లాక్ మనీ వైట్ కోసం
# భూముల కొనుగోలు

మొదటి పేజి తరువాయి..

పైగా ధర చెప్తున్నారు. .ఇక గ్రామీణ ప్రాంతాలలో అయితే గజానికీ రూ 25000/ పైచిలుకు పైగా ధర పలుకుతుంది. ఇలా ఇష్టం వచ్చినట్లు ధరలు పెంచుతూ కొంతమంది వ్యాపారులు బ్లాక్ మనీని,వైట్ మనిగా మార్చుకుంటునట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి..ఇది వారి వరకు బాగానే ఉన్న వారు పెంచుతున్న భూముల ధరలు సామాన్యుడికి మాత్రం చుక్కలు చూపిస్తున్నాయి...

ప్రతి మనిషికి కనీస అవసరాలైన తిండి,గుడ్డ,గూడు వాటిపై ప్రభుత్వం దృష్టి పెట్టాల్సి ఉంటుంది..కానీ నేటి పరిస్థితులు అందుకు భిన్నంగా తరసపడుతున్నాయి..ప్రభుత్వ కమిటీ 2901 2022 లో నిర్ణయించిన మార్కెట్ వాల్యూ మేరకు వ్యవసాయేతర(నివాసానికి) భూమి ఒక గజానికి జిల్లాలో అత్యధికంగా రూ. 37400/ ఉండగా, గుంటకు 45లక్షలు ఉంటుంది.. మరి ఈ ధర ప్రకారం భూమి అమ్మకాలు, కొనుగోలులు జరగడం లేదు..ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు అమ్ముతున్నారు...

భూములు కొనుగోలు సమయంలో వచ్చి సబ్ రిజిస్ట్రార్ ముందు ఎంతకూ కొన్నారో తెలిపే సమయంలో కొనుగోలు దారులు ప్రభుత్వ మార్కెట్ వాల్యూ మేరకు కొన్నట్లు చెపుతున్నట్లు సమాచారం.. భూముల ధరలపై ప్రభుత్వం నిర్ణయించిన మార్కెట్ వాల్యూ మేరకు అమ్మకాలు జరగక పోయినా అటువైపు సంబంధిత అధికారులు కన్నెత్తి కూడా చూడటం లేదు... పెరిగిన,పెంచుతున్న ధరలను అదుపు చేసేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టకపోవడంతోనే ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయి అనే వాదనలు వినిపిస్తున్నాయి.

### బ్లాక్ మనీ వైట్ చేయడమే లక్ష్యంగా:

కొంతమంది ప్రభుత్వానికి కట్టే ట్యాక్స్ చెల్లించకుండా ఉండేందుకు భూముల కొనుగోలు జరుపుతున్నారు..ఇది వారి వరకే బాగానే ఉన్న పెరిగిన భూమి ధరలతో పేద, మధ్య తరగతి ప్రజలు ఇల్లు నిర్మించుకునే పరిస్థితులు మాత్రం కనిపించడం లేదనే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ఈ ధరలను నిర్ణయిస్తు,ఎవరి కోసం ఇలా భూముల ధరలు రెక్కలొచ్చాయ్ అనే విషయాలపై అధికారులు పూర్తి విచారణ జరిపోతే మాత్రమే నిజానిజాలు బయటకు వచ్చే అవకాశం ఉంది...

# ఇసుక అక్రమణపై ఉక్కు పాదం..





మొదటి పేజి తరువాయి..

జగిత్యాల జిల్లాలో గత కొంతకాలంగా గోదావరి నది పరివాహ ప్రాంతం ఇబ్రహీంపట్నం మల్లాపూర్ రాయికల్ ధర్మపురి రాయపట్నం వెల్కటూర్ తదితర ప్రాంతాలలో ఇసుక అక్రమ రవాణా చేసి ఇసుక రీచులలో డంపింగ్ చేసిన అనంతరం దొంగతనాన అమ్మకాలు జరుపుతుంటారు. జిల్లాలో ఇసుక అక్రమ రవాణా, అమ్మకాలు ఎక్కువగా జరుగుతున్నట్లు ప్రజా ప్రతినిధులకు తెలియడంతో అక్రమ రవాణాను అరికట్టాలని సీఎం రేవంత్ రెడ్డి కలెక్టర్ ను ఆదేశించినట్లు సమాచారం.



కాక జగిత్యాల జిల్లాలో జగిత్యాల కోరుట్ల మెట్టు పెల్లి,రాయికల్ ధర్మపురి ఐదు మున్సిపాలిటీలు ఉండగా 20 మండలాలు ఉన్నాయి. జగిత్యాల జిల్లాలో ఇండ్ల నిర్మాణాల తో పాటు అపార్ట్మెంట్ నిర్మాణాలు ఎక్కువగా నిర్మిస్తుండడంతో ఇసుక అవసరం ఎక్కువగా ఉంటుంది దీంతో రాత్రిపూట నరి ప్రవాహ ప్రాంతాల నుండి అక్రమంగా తరలిస్తూ అధిక మొత్త ను అమ్మకాలు జరుపుతున్నారు. ఇట్టి విషయాన్ని సీరియస్ గా తీసుకున్న జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఎస్పి అశోక్ కుమార్ మైనింగ్ అధికారులు సమావేశం ఏర్పాటు చేసిన అనంతరం ధర్మపురి మండలంలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా గోదావరి పరివాహ ప్రాంతంలో నాలుగు ఇసుక ట్రాక్టర్లు ఇసుక అక్రమ తరలి స్తుండగా పట్టుకొని ఇసుక దొంగతనం చేస్తున్నట్లు కేసు నమోదు చేశారు. అంతేకాకుండా పోలీస్, రెవెన్యూ, మైనింగ్, ట్రాన్స్పోర్ట్ శాఖలతో 11 టాస్క్ ఫోర్సు టీంలు ఏర్పాటు చేసి జిల్లాలో ఇసుక అక్రమ రవాణా కాకుండా అమ్మకాలు జరుపుకుండా జిల్లాలో 24 గంటలు ఈ టీంలు అప్రమత్తంగా ఉంటూ తనిఖీలు చేయనున్నారు.

ఒకవేళ ఇసుక అక్రమంగా తరలిస్తున్నట్లు అమ్ముతున్నట్లు దొరికిన వారిపై ఇసుక దొంగతనం తో పాటు పలు కేసులు నమోదు చేయనున్నారు. ప్రభుత్వం ఇసుక అక్రమ రవాణా అమ్మకాలపై సీరియస్ గా ఉండడంతో జిల్లాలో ఎక్కడ ఇసుక అక్రమ రవాణా జరగవద్దని క్రయవిక్రయాలు జరగవద్దని దొరికినవారుపై ఇసుక దొంగతనం కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ప్రభుత్వపరంగా ఇసుక అమ్మకాలు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి జిల్లాలో సామాన్య ప్రజలకు తక్కువ రేట్ లో ఇసుక అమ్మాలని అభిప్రాయాలు సేకరించగా ఒక్కో డ్రాక్టర్కు 800 రూపాయల చొప్పున ప్రభుత్వ పరంగా ఇసుక అమ్మాలని నిర్ణయించారు. నేనే పద్యంలో జగిత్యాల జిల్లాలో మెట్పల్లి మల్లాపూర్ కోరుట్ల కథలాపూర్ రాయికల్ ప్రాంతాలలో ప్రభుత్వపరంగా ఇసుకను అమ్ముతున్నారు జైచార జిల్లాకు సంబంధించిన ఇసుక అవసరం ఉన్న వ్యక్తులు మొదట ఎనిమిది వందల రూపాయల డిడి తీసి ఆయా మండల తాసిల్దార్లకు అందజేయగా తాసిల్దార్ అనుమతి పత్రంతో ప్రభుత్వపరంగా ఇసుకను తీసుకపోవచ్చు. కొనుగోలు చేసిన ఇసుకను జిల్లా పరిధిలోనే మాత్రం వాడుకోవాలి తప్ప ఇతర జిల్లాలకు లారీలు టిప్పర్లలో తరలిస్తే చట్టపరమైన కేసులు నమోదు చేయనున్నారు. అలాగే తాసిల్దార్ అనుమతితో ఇందిరమ్మ ఇళ్లకు అవసరం ఉన్న వ్యక్తులు ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శి నుండి అనుమతి పత్రం తీసుకపోతే తాసిల్దార్ , కలెక్టర్ అనుమతితో ఉచితంగా ఇసుకను అందజేయనున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు తక్కువ రేటుకు ఇసుక అందజేయాలని ఆదేశించారు దీంతో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ప్రత్యేక చొరవ తీసుకొని ట్రాక్టర్కు 800 తక్కువ రేటుతో ఇసుకను ప్రభుత్వ పరంగా అందజే యగా అవసరం ఉన్న ప్రతి ఒక్కరు కొనుగోలు చేసి వాడుకుంటే ఎలాంటి ఇబ్బంది ఉండదు.

### జిల్లాలో ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు
### ఇసుక అవసరం ఉన్నవారు ప్రభుత్వపరంగా ఒక్కొక్క ట్రాక్టర్కు 800 రూపాయలతో కొనుగోలు చేసుకోవాలి..
### జై సింగ్ , జిల్లా మైనింగ్ అధికారి , జగిత్యాల జిల్లా



ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఇసుక అక్రమ రవాణా, రీచ్ లో ఏర్పాటు, ఇసుక అమ్మకాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారని, దీంతో జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశానుసారంతో

జగిత్యాల జిల్లాలో ఎవరైనా ఇసుక అక్రమ రవాణా చేసిన ఇసుక రీచు లు ఏర్పాటు చేసి దొంగతనాన ఇసుక అమ్మకాలు జరిపిన చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ఇసుక దొంగతనంతో పాటు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టడానికి పోలీస్ రెవెన్యూ మైనింగ్ ట్రాన్స్పోర్ట్ నాలుగు శాఖలతో 11 టాస్క్ ఫోర్స్ టీంలు ఏర్పాటు చేశామని జిల్లాలో 24 గంటలు తనిఖీలు చేస్తూ ఉంటాయని ఇసుక అక్రమ రవాణా చేస్తూ దొరికిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే జిల్లాలో ఇసుక అవసరం ఉన్నవారు ప్రభుత్వ పరంగా ఐదు ప్రాంతాలలో ఇసుక అమ్మకాలు ఏర్పాటు చేశామని ఒక్కొక్క ట్రాక్టర్ కు 800 రూపాయల చొప్పున డీడీలు తీసి తాసిల్దార్ అనుమతి పత్రంతో తీసుకెళ్లి అవసరాలు తీర్చుకోవచ్చున్నారు. అంతేకాకుండా ఇట్టి కొనుగోలు చేసిన ఇసుకను లారీలు టిప్పర్ల ద్వారా ఇతర జిల్లాలకు తరలించవద్దని అలా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు అలాగే జిల్లాలో మూడు చెక్పోస్టులను ఏర్పాటు చేస్తున్నామని ఇసుక ఇతర జిల్లాలకు తరలిపోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.



# ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి వేడుకలు

**- శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎంపి ఈటల రాజేందర్**

కమలాపూర్, ప్రభాత వార్త:



శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి వేడుకలు కమలాపూర్ మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో నేరెళ్ల, శంభునిపల్లి గ్రామాల్లో శివాజీ విగ్రహాన్ని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ ఆవిష్కరించారు. కమలాపూర్ మండల కేంద్రంలోని శివాజీ విగ్రహానికి పూల మాలవేసి నివాళులు అర్పించి మాట్లాడుతూ.... శివాజీ యొక్క గొప్పతనాన్ని గుర్తుంచుకోవడం మన బాధ్యత అని అన్నారు. శివాజీ సాధించిన విజయాలు, హిందూ సామ్రాజ్యం కోసం చేసిన కృషిని కొనియాడారు. అనంతరం ఆరె కుల సంఘం నాయకులు కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా మర్రిపల్లి గూడెం గ్రామంలో పండ్లను పంపిణీ చేశారు. కమలాపూర్ మండల కేంద్రంలో ఆరె సంక్షేమ సంఘం కమలాపూర్ మండల అధ్యక్షులు కదం రాములు ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా జరుపబడ్డాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చెట్టుపల్లి శివాజీ ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరె కులం ని ఓబీసీ లో చేర్పించుటకు పోరాటం చేస్తున్నామని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ సహకారంతో ఎట్టి పరిస్థితుల్లోనైన త్వరలోనే సాధిస్తామని, హైదారాబాద్ లో ఆరె కుల భవనం సాధిస్తామని, ఆరె కుల సమస్యల పట్ల ఎల్లప్పుడూ పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జెండా రాజేశ్వర్ రావు, కమలాపూర్ మాజీ జడ్‌పిటిసి లాంగిడే కళ్యాణి, లక్ష్మణ్ రావు, జిల్లా అధ్యక్షులు హింగే శివాజీ, మర్రిపల్లి గూడెం ఆరె కుల సంఘం అధ్యక్షుడు ఇంగే శివాజీ, పంగిడిపల్లి ఆరె కుల అధ్యక్షులు బాసుపాటి వీరేశం, మాజీ సర్పంచ్ ఉపాసి తిరుపతి రావు, మాజీ సర్పంచ్ చెలికే శ్రీనివాస్, ఆరె కులస్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లా ఘరానా దొంగ అరెస్ట్

**-103 గ్రాముల బంగారం నగలు,ద్విచక్ర వాహనం స్వాధీనం**

**-మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి**

మెట్‌పల్లి, ప్రభాతవార్త:





మెట్ పల్లి సబ్ డివిజన్ పరిధిలో తాళం వేసి ఉన్న ఇళ్లు, మోటార్ సైకిల్ లు దొంగతనాలకు పాల్పడుతున్న ఘరానా దొంగను పట్టుకుని,103 గ్రాముల బంగారు నగలు,ఒక ద్విచక్ర వాహనం,125 గ్రాముల వెండి నగలు,మొత్తం రూ.11 లక్షల విలువగల వాటిని స్వాధీనం చేసుకున్నట్లు మెట్పల్లి సిఐ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు. మెటుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో బుధవారం విలేఖరుల సమావేశంలో సిఐ వివరాలు వెల్లడించారు. జగిత్యాల జిల్లా ఎస్పి అశోక్ కుమార్, మెట్పల్లి డిఎస్పి ఏ రాములు పర్యవేక్షణలో, సీఐ నిరంజన్ రెడ్డి నేతృత్వంలో ప్రత్యేక పోలీసు బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ బృందం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందితుడిని గుర్తించి,మంగళవారం సాయంత్రం మల్లాపూర్ ఎస్సై కే. రాజు తన సిబ్బందితో కలిసి ముత్యంపేట గ్రామ శివారులోని షుగర్ ఫ్యాక్టరీ సమీపంలో వాహనాల తనిఖీ చేస్తుండగా, మోటార్ సైకిల్ పై వస్తున్న మిట్టపల్లి లక్ష్మణ్,అలియాస్ రవి,అలియాస్ పుండలిక్ విజయ్ అనే నిందితుడిని అనుమానాస్పద స్థితిలో అదుపులోకి తీసుకున్నారు.పోలీసుల విచారణలో నిందితుడు దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నట్లు సిఐ తెలిపారు. నిందితుడి నేపథ్యం: మిట్టపల్లి లక్ష్మణ్ రవి పుండలిక్ విజయ్ బైంసా పట్టణానికి చెందిన వ్యక్తి అక్కడక్కడ కూలీ పనులు చేస్తూ మద్యం, పేకాటకు బానిసయ్యాడు. కూలీ పనితో వచ్చిన డబ్బులు సరిపోకపోవడంతో దొంగతనాలు చేయడం ప్రారంభించాడు. లక్ష్మణ్ ఒంటరిగా బస్సుల్లో వివిధ గ్రామాలకు వెళ్లి, తాళం వేసి ఉన్న ఇళ్లను గుర్తించి, తాళాలు పగలగొట్టి, బీరువాలు తెరిచి బంగారు, వెండి ఆభరణాలు, డబ్బులు దొంగిలించేవాడు. రోడ్లపై నిలిపి ఉంచిన తాళం లేని మోటార్ సైకిళ్లను కూడా దొంగిలించి, వాటిని ఉపయోగించి మరికొన్ని దొంగతనాలు చేసి, వదిలివేసేవాడు. దొంగిలించిన సొమ్ముతో లాడ్జిల్లో ఉంటూ జల్సాలు చేసేవాడు. లక్ష్మణ్ ఇప్పటివరకు 40 దొంగతనాలు చేయగా, 28 కేసులు కోర్టులో పెండింగ్ లో ఉన్నాయని 12 కేసుల్లో కోర్టు జైలు శిక్ష విధించగా.. అతను గతంలో మూడుసార్లు (మహబూబ్ నగర్, జగిత్యాల, కరీంనగర్) పోలీసుల నుండి తప్పించుకుని పారిపోయాడు. చివరగా, ఆగస్టు 2024లో నిజామాబాద్ జిల్లాలోని ముప్కాల్ మండలంలో ఒక దొంగతనం, అక్టోబర్ 2024లో కమ్మర్పల్లి మండలంలో ఒక దొంగతనం చేసి, పోలీసులకు పట్టుబడి జైలుకు వెళ్ళాడు. డిసెంబర్ 2024లో బెయిల్ పై బయటకు వచ్చి మల్లాపూర్ మండలం సిరిపూర్ గ్రామంలో ఒక దొంగతనం, ముత్యంపేట గ్రామంలో మరొక దొంగతనం, మెట్పల్లి పట్టణంలో ఒక మోటార్ సైకిల్ దొంగతనం, మేడిపల్లి మండలం దమ్మన్నపేటలో మరొక దొంగతనం చేశాడని సి ఐ తెలిపారు. అంతర్ జిల్లా గజదొంగను చాకచక్యంగా పట్టుకున్న మెట్పల్లి సిఐ ఏ .నిరంజన్ రెడ్డి, మల్లాపూర్ ఎస్సై కే. రాజు, పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ , మెట్పల్లి డిఎస్పి ఏ. రాములు ప్రత్యేకంగా అభినందించారు.

# మాజీ జెడ్పీటిసీ ఆత్మహత్య

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల మాజీ జెడ్పీటీసీ ఆనందం రాజ మల్లయ్య(70) బుధవారం తన స్వగృహంలో ఉరేసుకొని ఆత్మహత్య పాల్పడ్డాడు. మృతుడు టిడిపి స్వర్గీయ మాజీ మంత్రి ముద్దసాని దామోదర్ రెడ్డి కి వీణవంక మండల కేంద్రంలో మొదటి ప్రధాన అనుచరునిగా కొనసాగుతూ 1995 వీణవంక మండల జెడ్పీటీసీ గా గెలుపొందారు. అనంతరం 2001 సంవత్సరంలో మండల చేనేత సహకార సంఘం అధ్యక్షునిగా పనిచేశాడు. మండల కేంద్రంలోనే ఉపాధి కోసం చిట్టీ లు నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్న క్రమంలో అదే మండల కేంద్రంలోని ఓ వ్యక్తి మధ్యవర్తిగా అప్పులు ఒప్పుకోవడంతో అతను ఊరి నుండి వెళ్లి పోవడంతో అట్టి అప్పులను చిట్టీ ల ద్వారా తీర్చడముతో పాటు స్వంతం భూమి అమ్మిన కట్టలేని అప్పులు తీర్చలేక పోవడంతో మనస్థాపానికి గురై నేను ఇంటిలో లేని సమయంలో ఉరేసుకున్నాడని భార్య లక్ష్మి రోదిస్తూ తెలిపింది. మృతునికి కుమారుడు ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. కూతురు వివాహం జరిగి సుమారు ఇరువది సంవత్సారాలు నిండినట్లు బంధువులు తెలిపారు. సమాచారం అందుకున్న ఎస్సై తోట తిరుపతి పోలీసులతో సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# అంజి రెడ్డికి పట్టభద్రులు అండ...

**-- బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు**

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

బిజెపి బలపరిచిన అభ్యర్థి అంజిరెడ్డికి పట్టభద్రులు అండగా ఉంటారని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు. బుధవారం అంజిరెడ్డి గెలుపు కోసం జమ్మికుంట పట్టణంలో బిజెపి శ్రేణులు పట్టభద్రులను కలిసి ఓటు అభ్యర్థించారు. అంజిరెడ్డి ఎన్నో మంచి పనులు నిర్వహించారని, నరేంద్ర మోడీకి మద్దతుగా పట్టభద్రులు అంజిరెడ్డి కి ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని సంపత్ రావు పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జమ్మికుంట పట్టణ మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్, బిజెపి నాయకులు పల్లపు రవి, కొమ్ము అశోక్, రాచపల్లి ప్రశాంత్, శ్రీవర్తి ప్రవీణ్, జోరుక శ్రీనివాస్, శ్రీవర్తి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.






# మైనర్ బాలిక(మానసిక వికలాంగురాలు)పై అత్యాచారం కేసులో నిందితునికి 20 సంవత్సరముల కఠిన కారాగార జైలు శిక్ష

**-రూ 1000 జరిమానా**

**-బాధిత మైనర్ బాలికకు 2 లక్షల రూపాయలు పరిహారం**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలోని మల్యాల పోలీస్ స్టేషన్ పరిదిలోనికి చెందిన మైనర్ బాలికను నిందితుడు చెట్పల్లి నారాయ ణ టోపీ నారాయణ వయస్సు 55 సంవత్సరాలు అనే వ్యక్తి అత్యాచారం చేసిన ఘటనలో నిందితుడిపై పోక్సో చట్టం కింద మల్యాల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయగా మల్యాల సిఐ రమణమూర్తి కేసును విచారించడం జరిగింది. ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టుకి ఆధారాలు సమర్పించగా పిపి కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్షలను ప్రవేశపెట్టగా సాక్షులను విచారించిన న్యాయమూర్తి శ్రీమతి నీలిమ బుధవారం నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారగార శిక్ష మరియు 1000/ జరిమాన, బాధిత బాలికలకు 2 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ... సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ వేగవంతగా జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పై కేస్ లో నిందితునికి శిక్ష పడటం పడటం లో కృషి చేసిన పీపీ రామకృష్ణ రావు గారు,ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఇన్స్పెక్టర్ రమణమూర్తి, సిఎంఎస్ ఎస్.ఐ శ్రీకాంత్ , కోర్ట్ కానిస్టేబుల్ సాగర్ మరియు సి ఎం ఎస్ కానిస్టేబుల్స్ రాజు ,కిరణ్ కుమార్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

# చేపలు పట్టేందుకు వెళ్లి వ్యక్తి మృతి

మేడిపల్లి, ప్రభాతవార్త:



మేడిపల్లి మండలంలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన పల్లికొండ నారాయణ ( 42 ) సంవత్సరాలు అనే వ్యక్తి చేపలు పట్టేందుకు వెళ్లి మృతి చెందినట్లు ఎస్ఐ శ్యామ్ రాజ్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం వృత్తిరీత్యా చేపలు పడుతూ జీవిస్తుండే నారాయట 4వ తేదీ ఉదయం 8గంటల సమయంలో తమ కులస్థులతో కలిసి పోరుమల్ల గ్రామశివారు లోని పాములవర్తి కుంటకు వెళ్ళాడు. చేపలు పట్టే క్రమంలో ప్రమాదవశాత్తు కాలు జారీ బండరాయి పై పడగా తలకు బలమైన గాయమైంది. చికిత్స కోసం ప్రైవేట్ హాస్పిటల్ కి తీసుకెళ్లగా డాక్టర్లు తలభాగంలో రక్తం గడ్డకట్టిందని ఆపరేషన్ చెయ్యాలని సూచించగా, కరీంనగర్ లోని ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లి ఆపరేషన్ చేయించారు. అయినా ఆ వ్యక్తి కోమనుండి బయటకు రానందున తిరిగి జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి లో చేర్పించగా చికిత్స పొందుతూ బుధవారం మరణించాడు. మృతునికి భార్య సత్యవతి, ఇద్దరు కొడుకులు వున్నారు. సత్యవతి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్యామ్ రాజ్ వివరించారు.

# భార్య పిల్లల చావుకి కారణమైన వ్యక్తి రిమాండ్

పెగడపల్లి, ప్రభాతవార్త:

భార్య పిల్లల చావుకి కారణమైన మద్దలపల్లి గ్రామానికి చెందిన కంబాల తిరుపతి ని బుధవారం రిమాండ్ కు పంపినట్లు ఎస్సై రవి కిరణ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 13న మద్దులపల్లి గ్రామానికి చెందిన కంబాల తిరుపతి వేరొక మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకొని తన భార్య అయిన కంబాల హారికను వేధింపులకు గురి చేయరా అతని కుటుంబ సభ్యుల వేధింపులు తాళలేక వివాహిత అయిన కంబాల హారిక మరియు ఇద్దరు పిల్లలు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన కేసులో ముద్దాయిగా ఉన్న కంబాల తిరుపతిని కేసు దర్యాప్తులో భాగంగా బుధవారం పెగడపల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు పంపినట్లు పెగడపల్లి ఎస్సై సిహెచ్ రవి కిరణ్ తెలిపినారు సిబ్బంది కానిస్టేబుల్ వినయ్ ,శ్రీనివాస్ మరియు ఎల్లయ్య పాల్గొన్నారు.

# జూదరుల అరెస్ట్

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలో పేకాట ఆడుతున్న పలువురుని అరెస్టు చేశామని పోత్కపల్లి ఎస్సై డి రమేష్ గౌడ్ తెలిపారు నమ్మదగ్గ సమాచారం మేరకు ఓదెల గ్రామ శివారులో పేకాట ఆడుతున్న 9 మందిని పట్టుకున్నామని వారి నుండి రూపాయలు 7100 నగదు , మూడు మొబైల్ ఫోన్లు, నాలుగు టు వీలర్ బైకులు స్వాధీనం చేసుకున్నామని అదేవిధంగా ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రమేష్ తెలిపారు

# ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



హిందూ హృదయ్ సామ్రాట్ శ్రీశ్రీశ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జన్మోత్సవాలు కల్లూరు రోడ్ లోని దుర్గామాత దేవాలయం వద్ద భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు నేటి యువత శివాజీ అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్సీ కన్వీనర్ సుదవేని మహేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఇట్యాల నవీన్ కుమార్, చెట్లాపెల్లి సాగర్, జిల్లా నాయకులు తిరుమల వాసు, చిరుమాల్ల ధనుంజయ్, చరణ్, పెండెం గణేష్, గిన్నెల శ్రీకాంత్, మల్క ఆంజనేయులు, వాళ్లజీ మహేష్, గుడ్డేటి రాజేందర్, చెట్పల్లి ఓం ప్రకాష్, బీజేవైఎం అధ్యక్షులు కలాల సాయి చందు, నెమురి విజయ్, దమ్మా సంతోష్, మ్యకాల గణేష్, దామ శ్రవణ్, తోట దుర్గ ప్రసాద్, కైరంకొండా రాజేశం, వాసం లోకేష్, సంతోష్, పుట్ట అజయ్, ముల్కా మనిరాజ్, మరియు హిందూ బంధువులు, విహెచ్పీ భజరంగ్ దళ్, ఏబీవీపీ నాయకులు, బీజేపీ కోరుట్ల పట్టణ బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇంచార్జిలు పాల్గొన్నారు.

**మేడిపల్లిలో**

మేడిపల్లి : ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా బస్టాండ్ ఆవరణలో గల విగ్రహం వద్ద గోస్కి మధు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాజీ దేశానికి చేసిన సేవలను గుర్తు చేస్తూ శివాజీ ని యువకులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం మండల కేంద్రంలో పాట మండలంలోని కొండాపూర్ గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం తనిఖీ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



కోరుట్ల మండలంలోని ధర్మారం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల లో మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంఈఓ నరేశం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, వారానికి మూడు కోడిగుడ్లను తప్పనిసరిగా అందించాలన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అమలు చేయాలని సూచించారు. విద్యార్థుల తరగతులను పర్యవేక్షించి తగుసూచనలు ఇచ్చారు. ఉపాధ్యాయుల హాజరు పట్టికను, పలు రికార్డులను తనిఖీ నిర్వహించి విద్యార్థులకు మంచి విద్యను అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్‌ను ఘనంగా సన్మానించిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈరోజు ఘనంగా సన్మానించారు నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్తు చైర్మన్ గా నియమింపబడి మొదటిసారిగా కోరుట్ల నియోజకవర్గానికి వచ్చిన డాక్టర్ రియాజ్ ను శాలువాతో సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నయీమ్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం, జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు సోగ్రాభి, కస్తూరి రమేష్, సైదు గంగాధర్, అవేజ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడిగా రెడ్డబోయిన గోపి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల బిజెపి జిల్లా అధ్యక్షుడిగా రెడ్డబోయిన గోపిని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి నియమించారు. ఎన్నికల అధికారి లక్ష్మీ నారాయణ, రాష్ట్ర అధ్యక్షుడు సమక్షంలో జిల్లా అధ్యక్షులకు నియమిం చారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గోపిని పలువురు పట్టణ నాయకులు అభినందనలు తెలిపారు.

## బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రాచీన ఆటలకు ప్రథమ బహుమతి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రాచీన సాంప్రదాయ ఆటల పోటీలను నిర్వహించి చిత్రాల ద్వారా భారతీయ క్రీడా మంత్రిత్వ శాఖకు, ఇండియన్ నాలెడ్జ్ సిస్టం న్యూఢిల్లీకి పంపించడం జరిగింది. భారతీయ ప్రాచీన మరుగున పడిన ఆటలు కబడ్డీ కోకో ,గిల్లిదండ ,చదరంగం, లిగోర్, కైలాసం, పులి మేక, స చార్ పల్లి ఆటలను 6,7 తరగతి విద్యార్థులు ఆడడం జరిగింది. స్వదేశీ ఆటలను ప్రోత్సహించుటకు భారతీయ విద్యా మంత్రిత్వ శాఖ వారు జిల్లా పరిషత్ బాలికల పాఠశాల కోరుట్లను ప్రథమ బహుమతి ప్రకటించింది. 14 మంది పిల్లలకు క్రీడా బహుమతులను న్యూఢిల్లీ నుండి పోస్టు ద్వారా పంపించారు. గెలుపొందిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు సిహెచ్. కృష్ణమోహన్, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## సనాతన ధర్మమే మనుగడకు ఆధారం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలతో కూడిన సనాతన ధర్మమే మన మనుగడకు ఆధారమని శృంగేరి శారదాపీఠ ఆస్థాన పౌరాణికులు డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర శర్మ పేర్కొన్నారు సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో శ్రీ లింగ మహాపురాణ సప్తహం బుధవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా శర్మగారు మాట్లాడుతూ వేద వ్యాస మహర్షి మానవజాతికి అందించిన జ్ఞాన గనులే అష్టాదశ మహా పురాణాలు అన్నారు. ప్రపంచంలో ఉన్నటువంటి ప్రాచీన, ఆధునిక, ఇంకా కనుగొనబడని మరెన్నో విజ్ఞాన విషయాలన్నీ మన పురాణాల్లో, వేదాలలో దాగి ఉన్నాయి అన్నారు. అష్టాదశ మహా పురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞంలో భాగంగా రెండవ ప్రయత్నంగా ప్రస్తుతం శ్రీలింగ మహాపురాణం వింటున్నామన్నారు. ఈ పురాణంలో సృష్టికి మూలమైన, లయకారుడైన ఆ మహా శివుని గురించి, శివ లీలల గురించి సవివరంగా చెప్పబడిందన్నారు. జీవన గమనంలో మనకు ఎదురయ్యే కష్టాలను ఎదుర్కొనే శక్తినిచ్చి, శుభాలను అనుగ్రహించే శుభకరుడే ఆ శంభుడు, శివుడు అని మహేశ్వరి శర్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్ష కార్యదర్శులు మంచాల జగన్, బట్టు హరికృష్ణ పురాణ కమిటీ చైర్మన్ పడిగల శ్రీనివాస్, పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు మోటూరి రాజేంద్రప్రసాద్, నిర్వాహకులు శక్కరి వెంకటేశ్వర్, నీలి కాశీనాథ్, భోగ శ్రీధర్, మంచాల రాజలింగం, మర్రి శంకరయ్య, చలిగంటి వినోద్, రామారావు, అల్లాడి మహేష్, మోటూరి రమేష్, చక్కరి అశోక్, లింగ రాజు తదితరులు పాల్గొన్నారు.




## మందకృష్ణ మాదిగను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

కథలాపూర్ (ప్రభాతవార్త ఫిబ్రవరి 18):



బుధవారం సెంటర్ కోర్ట్ హోటల్లోజరిగిన ఎస్సీ కమిషన్ సమావేశం లో పాల్గొని వస్తున్న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నీ కలిసిన కథలాపూర్ మేడిపల్లి మండలాల ఎమ్మార్పీఎస్ నాయకులు త్వరలో మేడిపల్లి మరియు కథలాపూర్ మండలాల్లో పర్యటనకు రావలసిందిగా ఆహ్వానించగా సానుకూలంగా స్పందించిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తప్పకుండా మండలాల పర్యటనకు వస్తా నని ఆయన పేర్కొన్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయిల్ మాజీ సర్పంచ్ మొలిగే శ్రీనివాస్, మండల అధ్యక్షులు కలిగొట రాజం, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి తెడ్డు శేఖర్, మండల నాయకులు బాలే నిలకంఠం, బొడ్డు గణేష్, పోడేటి అర్జున్, శనిగరపు గణేష్, తెడ్డు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నవ జ్యోతి స్కూల్ విద్యార్థులకు తైక్వాండో కలర్ బెల్ట్స్, సర్టిఫికెట్ల ప్రధానం

కోరుట్ల, ప్రభాతవార్త:




కోరుట్ల పట్టణంలోని స్థానిక నవజ్యోతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులకు తైక్వాండో కలర్ బెల్ట్ అప్ గ్రేడింగ్ టెస్ట్ ను మాస్టర్ తైక్వాండో క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ అప్ గ్రేడింగ్ టెస్ట్ కి చీఫ్ ఎగ్జామినర్ గా తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ట్రెజరర్ మాస్టర్ జి సంతోష్ కుమార్ విద్యార్థుల యొక్క ప్రతిభను అనుసారంగా వారి యొక్క అర్హతను బట్టి విద్యార్థులకు తైక్వాండో కలర్ బెల్ట్స్, సర్టిఫికెట్స్ లను నవ జ్యోతి హై స్కూల్ ప్రిన్సిపాల్ సుజాత మేడం చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ తైక్వాండో క్లబ్ వ్యవస్థాపకులు , నేషనల్ కోచ్, నేషనల్ రిఫరీ, జె డి టి ఏ వైస్ ప్రెసిడెంట్, మాస్టర్ నావనంది రమేష్, మాస్టర్ రాహుల్, నవ జ్యోతి స్కూల్ కరస్పాండెంట్ సుకుమారన్, పీఈటీ పూజా, అకౌంటెంట్ ఉమా, స్కూలు అధ్యాపక బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెట్టిన వ్యక్తిపై కేసు నమోదు

ఇల్లంతకుంట , ప్రభాతవార్త:

మండలంలోని కందికట్కూరు గ్రామానికి చెందిన తాళ్లపల్లి శశిధర్ గౌడ్ గ్రామ వాట్సాప్ గ్రూపులో ప్రజలను రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టినందుకు గాను బుధవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు . శాంతి భద్రతల సమస్యలకు విఘాతం కలిగే విధంగా అంత కాకుండా అధికారులతో పరిచయాలు ఉన్నాయని , అసత్య ప్రచారం చేయడం జరిగిందని పేర్కొన్నారు . ఎవరైనా సోషల్ మీడియా లో ప్రజలను రెచ్చగొట్టే విధంగా పోస్టులు చేసిన మరియు పోలీస్ అధికారుల పేరు వాడుకుంటూ దుష్ప్రచారం చేసిన కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు .

# అక్రమ ఇసుక రవాణా అరికట్టాలి

**-అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి**

**-అధికారులు ఇసుక అక్రమ రవాణా కట్టడి చేయాలి**

**-జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అక్రమ ఇసుక రవాణా అరికట్టడానికి అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు జిల్లా మైనింగ్ రెవెన్యూ పోలీస్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ బుధవారం రోజున జిల్లా సమావేశ మందిరంలో జిల్లాలోని అక్రమ ఇసుక రవాణా జరగకుండా పక్కాగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకే జిల్లాలో అక్రమ ఇసుక రవాణా జరగకుండా శాఖల సమ్వయంతో ప్రత్యేక టీం లో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ టీం లో బృందాలుగా ఏర్పడి చెక్ పోస్టులు వద్ద పటిష్ట భద్రత చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ట్రాక్టర్ లారి అయినా చెక్ చేయాలని అనుమతి లేని వాహనాలను ఎమ్మార్వో పర్మిషన్ ఉందా లేదా అని తనిఖీ చేయాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన ఇసుక వాగుల ద్వారా మాత్రమే ఇసుక రవాణా జరగాలని ఇల్లీగల్ ఇసుకను జరగకుండా ఏర్పాటుచేసిన టీం బృందాల ద్వారా ఎప్పటికప్పుడు నిఘ ఉంచాలని తెలిపారు. జిల్లాలు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ఇసుక రవాణా జరగాలని అన్నారు. ఎక్కువగా అర్ధ రాత్రి వేళల్లో అక్రమ ఇసుక రవాణా జరిగే మండలాల్లో కథలాపూర్ నాగులపేట్ మల్లాపూర్ వంటి ఏరియాలో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి అన్ని శాఖల సమ్వయంతో అక్రమ ఇసుక రవాణా జరిగే వాహనాలను పట్టుకుని కేసులు నమోదు చేయాలని అధికారులకు ఆదేశించారు. గోదావరి నది తీరాన ఉన్న ఇబ్రహీంపట్నం ధర్మపురి వంటి ఏరియాలో గోదావరి నుండి ఇసుక తీసుకువడానికి అనుమతి లేదని. ఏర్పాటు చేసిన ఇసుక రిచ్ ల ద్వారా మాత్రమే ఇసుక రవాణా జరగాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత , ఎస్పీ అశోక్ కుమార్, కోరుట్ల మెట్ పెల్లి ఆర్డీవోలు, జీవకార్ రెడ్డి, శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం

బీర్పూర్, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ పట్టభద్రుల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి సన్నహాకా సమావేశాన్ని జగిత్యాల జిల్లా ప్రబారి రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో పాటించాల్సి న నియమాలను విధి విధానాలను గ్రామాల బుత్ అధ్యక్షులకు తెలియజేశారు. బిజెపి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ అకుంఠిత దీక్షతో పని చేయాలని దిశనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఆడెపు నరసయ్య, నాయకులు రమేష్, మహేష్, రవి, స్వామి, భూమేష్, శ్రీనివాస్, గంగాధర్, లింగన్న మరియు మండలంలోని వివిధ గ్రామాల భూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## పెంపకం పిల్లులకు ఉచిత ఆంటీ రేబిస్ వ్యాక్సిన్ నిరోధక టీకాలు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో జగిత్యాల రూరల్ గ్రామం పొలాస పశు వైద్య ఉపకేంద్రం పరది లోని వివిధ గ్రామాల్లోని పిల్లు ల పెంపకం దారులు విధిగా క్రమం తప్పకుండా ఆంటీ రే బిస్ వ్యాధి నిరోధక టీకాలు తోపాటు డివార్మింగ్ చేయించాలని స్థానిక వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ కోరారు ఈ మేరకు బుధవారం పోలాస గ్రామంలో 32 పెంపకం పిల్లు ల కు ఉచితంగా ఆంటీ రేబిస్ వ్యాక్సి న్ వ్యాధి నిరోధిక టీకాలు వేశారు

## శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఆదాయం 26 లక్షల 33, 525 రూపాయలు

బీర్పూర్, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర బ్రహ్మోత్స వాలు అత్యంత వైభవంగా జరుపుకునే విజయవంతంగా ముగిసిన వేళ హుండీ లెక్కింపు బుధవారం రోజున విప్పి లెక్కింపు చేపట్టగా మొత్తం ఆదాయం రూపాయలు 13లక్షల 69వేల163, రూపాయలు మరియు మిశ్రమ బంగారం ఆరు గ్రాములు, విదేశీ నోట్స్ 20 ,, మరియు ఆలయ ఆదాయం వేలంల ద్వారా 7లక్షల 10వేలు, టికెట్ల ద్వారా 5,54,362, అన్నీ కలిపి ఈ సంవత్స రం మొత్తం ఆదాయం 26 లక్షల 33 వేల 525 రూపాయలు వచ్చినట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి సంకటాల శ్రీనివాస్ తెలిపారు. ఆలయ ఆదాయం గత సంవత్స రం కంటే ఈ సంవత్స రం అత్యధికంగా 26, 806 వచ్చినట్టు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ జగిత్యాల జిల్లా పరిశీలకులు ఎం రాజమోళి, కేడీసీసీ జిల్లా మెంబర్ రామ్ చంద్రావు, మాజి ఎంపీపీలు గుడిసె శ్రీమతి జితేందర్ యాదవ్, మసార్తి రమేష్, మాజీ సర్పంచ్ శిల్పా రమేష్, దేవస్థానం రినేవేషన్ కమిటీ మాజీ అధ్యక్షులు స్రామ్రాట్, సుమన్, బీర్పూర్ పోలీస్ సిబ్బంది సత్యనారాయణ, వెంకటేష్, తెలంగాణ గ్రామీణ బ్యాంకు సిబ్బంది, దేవస్థానం ప్రధాన అర్చకులు వోద్దిపర్తి సంతోష్ కుమార్ ఆచార్యులు, చిన్న సంతోషాచార్యులు, మధు కుమార్ ఆచార్యులు, తిరుమల సేవ గ్రూప్ ఇన్చార్జి రవీందర్ మరియు సభ్యులు దేవస్థానం సిబ్బంది వివిధ గ్రామాల భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ అంతర్గామ గ్రామంలో పోచమ్మ తల్లి విగ్రహం ప్రతిష్టాపన కార్యక్రమ పూజలలో పాల్గొని పోచమ్మ తల్లిని దర్శించుకున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జున్ను రాజేందర్ గారు మాజీ ఎంపీపీ ధర రమేష్ బాబు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు



## జగిత్యాల వార్త

## ఘనంగా గణనాథునికి పూజలు

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మీ గణపతి మందిర 24వ వార్షికోత్స వం సందర్భంగా బుధవారం. మూలమూర్తి శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారికి సహస్ర కలశాభిషేకం, పలు పంచామృతాభిషేకం, సహస్ర నామార్చన, స్వామివారి పూజా క్రతులను శ్రీమాన్ నంబి వేణుగోపాల చారి కౌశిక, వేద పండితుల తిగుళ్ళ విశ్వనాథ శర్మ, ఆలయ అర్చకులు శంకర్ శర్మ లు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని పలు పుష్పాలతో చక్కగా అలంకరించి మంగళహారతులను సమర్పించారు. విశేష సంఖ్యలో భక్తులు మహిళలు పాల్గొని గణనాథునికి అభిషేకాలను తిలకించి నేర్త్రానంద భరితులయ్యారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలను అన్నప్రసాదాన్ని ఇతర చేశారు. ఈనాటి కార్యక్రమంలో ఆలయ సభ్యులు కోటగిరి శ్రవణ్ కుమార్, కన్వీనర్ జిల్లా ప్రభాకర్, యాదగిరి మారుతీరావు, మాజీ మున్సి పల్ చైర్ పర్స న్ జి ఆర్ దేశాయ్, కోటగిరి రవీందర్, జక్కుల శ్రీనివాస్, సామాజిక కార్యకర్త తౌటు రామచంద్రం భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఘనంగా శివాజీ చత్రపతి జయంతి వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

శ్రీ చైతన్య టెక్నో స్కూల్, జగిత్యాల (కృష్ణానగర్) లో శివాజీ చత్రపతి జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించబడాయి. ఈ



సందర్భంగా 60 మంది ప్రాథమిక విద్యార్థులు శివాజీ వేషధారణలో పాల్గొని అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చారు. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, మరియు సిబ్బంది ఈ వేడుకల్లో ఉత్సా హంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జ్ స్వాతి గారు నడిపించగా, ప్రిన్సి పాల్ సచిన్ మద్దతుగా నిలిచారు. సమన్వయం బాధ్యతను మమత నిర్వహించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది అందరూ సమిష్టిగా సహకరించి ఈ వేడుకలను విజయవంతం చేశారు. శివాజీ మహారాజ్ వీరత్వం, చాతుర్యం, ధైర్యసాహసాలను మన పిల్లలకు పరిచయం చేయడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం. మహారాష్ట్ర గర్వించదగిన ఈ గొప్ప రాజును స్మరించుకోవడం పాఠశాల పిల్లలకు స్ఫూర్తినిచ్చే కార్యక్రమంగా నిలిచింది. శివాజీ మార్గంలో సాగుదాం – దేశభక్తిని పెంపొందించుకుందాం! అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ అంతర్గాం గ్రామంలో బుధవారం రోజున పోచమ్మ దేవత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గ్రామ నాయకులు ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# పట్టపద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని ఆదరించండి

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు .ఈ సమావేశంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పుట్కూరి నరేంద్ర రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీ అని పట్టా బద్దుల సమస్యలు పరిష్కారానికి ఈయన పట్టుదలతో కృషి చేస్తారని వారికి పట్టభద్రుల సమస్యలు అవగాహన ఉన్నదని. తప్పకుండా మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి పట్టభద్రుల తరఫున గెలిపించాలని కోరారు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రం అత్యధిక అభివృద్ధి చెందుతుందని పేదలకు సంక్షేమ ఫలాలు అద్దుతున్నాయని కేసీఆర్ ఆరిపోయే దీపమని పార్టీ మనుగడ లేకుండా పోయిందని అన్నారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని పట్ట బద్రులకు ఏ సహాయం కావాలన్నా మీకు అండగా ఉంటామని అన్ని విధాల ఈ సమస్యలకు ముందుండి పరిష్కరిస్తామని కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్సీగా గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి రాష్ట్ర నాయకులు ఆ ఏజ్ , పట్టణ యూత్ అధ్యక్షులు లక్ష్మణ్, నాగభూషణం, కొంతం రాజు, వెంకటి, నాయిని సురేష్ తదితరులు పాల్గొన్నారు

## అక్రమంగా మట్టి తవ్వుతున్న వ్యక్తిపై కేసు నమోదు

గొల్లపల్లి ప్రభాతవార్త:

గొల్లపల్లి మండల కేంద్రము లోని నల్లగుట్ట ప్రాంతంలో ప్రభుత్వ భూమిలో అక్రమంగా మట్టి తవ్వుతున్న వ్యక్తిపై బుధవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై సిహెచ్ సతీష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గొల్లపల్లి కి చెందిన ఒడ్డే రవి గొల్లపల్లి నల్లగుట్ట ప్రాంతంలో సర్వే నెంబర్ 544 లోని ప్రభుత్వ భూమిలో మంగళవారం అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టాడు. ఈ విషయం తెలిసిన రెవెన్యూ అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని వారించగా, నిందితుడు రెవెన్యూ అధికారులపై దురుసుగా ప్రవర్తించాడు. రెవెన్యూ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడు రవి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఘనంగా శివాజీ జయంతి వేడుకలు

గొల్లపల్లి ప్రభాతవార్త :



దీరత్వానికి ప్రతీకైన చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను మండలంలోని పలు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. గొల్లపల్లి మండల కేంద్రంతోపాటు , అగ్గిమల్ల, వెంగలాపూర్, గొల్లపల్లి, చిల్వాకోడుర్, రాపల్లి తోపాటు వివిధ గ్రామాలలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను హిందూ ఐక్యవేదిక సభ్యులు అలాగే పౌరులు బైకులతో ర్యాలీ నిర్వహించారు శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి శివాజీ మహారాజ్ కి జై అంటూ నినాదాలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ సామ్రాజ్య స్థాపన కోసం కృషిచేసి, పోరాడిన యోధుడు శివాజీ ఆశయాల సాధనకు యువత కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత యువత శివాజీ అడుగుజాడల్లో నడవాలని సూచించారు. చత్రపతి శివాజీ మన భారతదేశ కోసం ఎంతగానో పోరాడిన వీరుడు అని కొనియాడారు వారి మార్గదర్శకాలను ప్రతి ఒక్కరు పాటించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం డీజే తో శోభయాత్ర నిర్వహించి భారత్ మాతాకీ జై అంటూ నినాదించారు. ఈ కార్యక్రమంలో హిందీ ఐక్యవేదిక సభ్యులు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## జిల్లా కలెక్టర్ పై అసత్య ప్రచారాలు చేసే వారి పై కేసులు నమోదు

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

సిరిసిల్ల టౌన్ - ప్రభాతవార్త:

సిరిసిల్ల జిల్లా కలెక్టర్ వ్యక్తిత్వాన్నికి మచ్చ తెచ్చేలా అసత్య ప్రచారాలు చేసే వారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తన పై వివిధ కేసులు ఉన్నట్లుగా సామాజిక మాధ్యమాలలో అసత్య ప్రచారాలు జరుగుతున్నాయని , తన పై ఎటువంటి కేసులు లేవని, తన వ్యక్తిత్వాన్ని కించపరిచేలా సామాజిక మాధ్యమాలు పోస్ట్ చేస్తున్న వారి పై, అసత్యాలను ప్రచారం చేస్తున్న వారి పై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికే కొంత మంది పై కేసులను నమోదు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అసత్య ఆరోపణలు, కట్టుకథల ఆదారంగా మీడియా సామాజిక మాధ్యమాలలో వార్తలను ప్రచారం చేయవద్దని అనవసరంగా కేసులలో ఇరుక్కోవద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలి

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

గొల్లపల్లి, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ పట్టభద్ర ఎమ్మెల్సీ అభ్యర్థి వి నరేందర్ రెడ్డి ఘన విజయానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్ లో పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాలను పార్టీ కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలని సూచించారు. ఫిబ్రవరి 21న ధర్మపురి లో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించే సభకు కాంగ్రెస్ శ్రేణులు పెద్ద మొత్తంలో హాజరవ్వాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, ఏ ఎం సి చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

## దోపిడే లక్ష్యంగా పరిపాలన..

మండల కాంగ్రెస్ అధ్యక్షుడు టోనీ

తంగళ్ళపల్లి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త..తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన చూసి బీఆర్ఎస్ నాయకులకు కళ్ళు మండుతున్నాయని అన్నారు.కేటీఆర్ మెప్పు,పార్టీ మనుగడ కోసం గులాబి నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.పది సంవత్సరాలు ప్రజలను దోచుకున్న నాయకులు ప్రెస్ మీట్లు పెట్టీ మాట్లాడడం సిగ్గుచేటు అని అన్నారు.కేటీఆర్ ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేశాడని చెబుతున్న బీఆర్ఎస్ నేతలు,అభివృద్ధి మాటున ఎంత దోచుకున్నరో చెప్పితే మంచిగుండని ఎద్దేవా చేశారు.ఓడిపోయిన సైతం ప్రజల మద్యలో ఉంటు వారికి అండగా నిలుస్తున్న నేత కేకే అని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,కేకే మహేందర్ రెడ్డిలపై అసత్య ఆరోపణలు చేస్తే నాలుకలు చిరేస్తమని బిఆర్ఎస్ నేతలను హెచ్చరించారు. కాళేశ్వరం మేమే కట్టమని గొప్పలు చెప్పుకుంటున్న మీరు,ఆ ప్రాజెక్ట్ ద్వారా ఎన్ని ఎకరాలకు నీళ్లు ఇచ్చారో చెప్పాలి అని డిమాండ్ చేశారు.తెలంగాణలో శ్రీరామ్ సాగర్ నుండి మొదలుకుంటే ఎల్లంపల్లి,శ్రీపాద ప్రాజెక్ట్ లను కాంగ్రెస్ పార్టీ నిర్మాణం చెప్పటింది అని అన్నారు. ఫాం హౌస్ లకు నీళ్లు తీసుకోవడం కోసమే ప్రాజెక్ట్ నిర్మాణం చేశారే తప్ప రైతుల కోసం కాదు అని స్పష్టం చేశారు.సిరిసిల్ల, వేములవాడ ప్రాంతాలను సాగు నీరు విషయంలో నిర్లక్ష్యం చేస్తే ప్రజా ప్రభుత్వంలో రైతులకు ఇప్పుడు అండగా ఉన్నాం అని అన్నారు.ప్రాజెక్ట్ లను అన్ని నింపి రైతులకు సాగు నీరు అందిస్తున్నాం అని తెలిపారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ఒక్కరికైన రేషన్ కార్డు ఇచ్చురా అని అన్నారు.కేకే మహేందర్ రెడ్డి పై అనవసరంగా నోరు పారేసుకుంటే చూస్తూ ఊరుకోమని అన్నారు. ఈ సమావేశంలో లింగాల భూపతి,పుర్మాని రామ్ లింగారెడ్డి,మునిగల రాజు, పొన్నం లక్ష్మణ్, బాలసాని శ్రీనివాస్ గౌడ్,జలంధర్ రెడ్డి,జనార్దన్ రెడ్డి,భరత్ తదితరు పాల్గొన్నారు..

# మెట్‌పల్లి వార్త



## మెట్‌పల్లి గీత కార్మిక కార్యవర్గానికి ఘన సన్మానం

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



పట్టణ గీతా కార్మిక సహకార సంఘ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కార్యవర్గానికి బుధవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. అధ్యక్షులుగా వరుసగా రెండోసారి ఎన్నికైన పూదరి సుధాకర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా ఎన్నికైన చర్లపల్లి రాజేశ్వర్గౌడ్ లతో పాటు డైరెక్టర్లు ఏనుగందుల శ్రీనివాస్ గౌడ్, పొన్నం శ్రీనివాస్ గౌడ్, గుండవేని ప్రణయ్ గౌడ్ ,గొట్టిపత్త రాజేందర్ గౌడ్, బక్కూరి రమేష్ లను శాలువాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం వారికి మిఠాయిలు తినిపించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గొల్లపల్లి రామా గౌడ్, జిల్లా అధ్యక్షులు చెట్ల చంద్రశేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నాయిని శ్రీనివాస్ గౌడ్, కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షులు ఏపూరి శ్రీనివాస్ గౌడ్ నాయకులు చర్లపల్లి చిన్న అంజగౌడ్ ముంజ సత్యనారాయణ గౌడ్ జోగున్పల్లి రాజేశ్వర్గౌడ్ చెట్లపల్లి అశ్విన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపుకై కృషి

**- భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి**

మెట్ పల్లి,ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపుకై అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి అన్నారు. మండలంలోని బండలింగాపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ మెట్పల్లి మండల అధ్యక్షుడు కొమ్ముల రాజుపాల్ రెడ్డి అధ్యక్షతన బుధవారం పచ్చీస్ ప్రబారి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి లు మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పచ్చీస్ ప్రబారి లు క్రియాశీలక పాత్ర పోషించి ప్రచారం నుండి మొదలుకొని ఓటు వేసే వరకు బాధ్యత తీసుకొని అభ్యర్థులను విజయ తీరాలకు చేర్చాలని కోరారు .ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కొమ్ముల రాజు పాల్ రెడ్డి ఎమ్మెల్సీ కోరుట్లనియోజక వర్గ కన్వీనర్ ధోనికెళ నవీన్, మండల కన్వీనర్ జంగిటి శ్రీధర్ ,మారు జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డిఓ కార్యాలయం సందర్శించిన జిల్లా నాన్ అఫీషియల్ మెంబర్ సురేష్

మంథనిప్రభాతవార్త:

పెద్దపెల్లి జిల్లా ఆర్డీవో కార్యాలయాన్ని జిల్లా ఆర్టిఏ నాన్ అఫీషియల్ మెంబర్ మంథని సురేష్ బుధవారం సందర్శించారు. ఆర్డీవో రంగారావు, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, ఆర్డిఓ సిబ్బందిని మర్యాదపూర్వక కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. సమస్యలను తెలంగాణ ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్, నాగరాజు, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూముల కేసులు వెంటనే ఎత్తివేయాలి

**లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ఇంచార్జ్ బానోతు నరేష్ నాయక్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులపై పెట్టిన పోడు భూముల కేసులను వెంటనే ఎత్తివేయాలని లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ఇంచార్జ్ బానోత్ నరేష్ నాయక్ డిమాండ్ చేశారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నరేష్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో పోడు వ్యవసాయం చేసుకుంటున్నటువంటి గిరిజన రైతులపై ఐదు వేలకు పైగా అక్రమంగా పోడు భూముల కేసులు నమోదు చేశారని అన్నారు. కోనరావుపేట మండలంలో గిరిజనులకు ప్రభుత్వం పంపిణీ చేసిన పోడు భూముల పట్టాలు రాకపోయినా ఒకే కుటుంబంలో భార్యాభర్తల మీద అటవీశాఖ అధికారులు కేసులు నమోదు చేశారని అన్నారు. నమోదైన పోడు భూముల కేసుల వల్ల వారు కోర్టుల చుట్టూ తిరగలేక గిరిజన రైతులు అనేక ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోడు భూముల కేసులు ఎత్తివేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. గిరిజనుల సమస్యలపైన అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం పై పోరాటం చేసినందుకు మూడు కేసులు అటవీ శాఖ అధికారులు నమోదు చేశారని అన్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రభుత్వంలో అర్హులై ఉండి, కేసుల పాలై, పోడు వ్యవసాయం చేసుకుంటున్న రైతులపై అక్రమంగా నమోదు చేసిన కేసులు అన్నిటిని ప్రభుత్వం వెంటనే ఎత్తివేయాలని నరేష్ నాయక్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక రమేష్ నాయక్ , గంగాధర్, మంగ్య నాయక్, నరన్ నాయక్, జ్యోతి బాయి, అమృత బాయి తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ అహర్నిశలు కృషి చేయాలి

**ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్**

గంభీరావుపేట, ప్రభాతవార్త :

ఉమ్మడి మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేయాలని బల్మూరి వెంకట్ పిలుపునిచ్చారు. సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి తో కలిసి బుధవారము గంభీరావుపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పార్టీ నాయకుల సమావేశంలో పాల్గొన్నారు. ప్రభుత్వము అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామాల్లోని పట్టభద్ర యువకులకు వివరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో విద్యార్థులు చదువుకున్న ఉద్యోగాలు రాలేదని, పేపర్ లీకేజీలు, నోటిఫికేషన్లు జారీ చేసి తిరిగి వాళ్లే కోర్టులో కేసులు వేసేవారని ఇక ఉద్యోగాలు అమ్ముకునే పరిస్థితి ఉండేదని, ఆ నమ్మకాన్ని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వము వైదొలగే విధంగా టీజీపీఎస్సీ ప్రక్షాళన చేసి ప్రతి ఒక్కరికి నమ్మకం కలిగేలా ఉద్యోగ అవకాశాలు కల్పించిందన్నారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలు రెండు ఒకటై ఎమ్మెల్సీ ఎన్నికలలో బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను పోటీలో దింపలేకపోయిందని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వము ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలను ఒక్కొక్కటి అమలు చేస్తుందని దానిని మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోతున్నారని, ఆ విధంగా కాకుండా ప్రభుత్వము అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, నిరుద్యోగులకు ఇప్పటివరకు కల్పించిన ఉద్యోగాలు గ్రామాల్లోని విద్యావంతులకు ఒకటికి పది మార్లు కలిసి వివరించి ఓటును అభ్యర్థించాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్సీ ఎన్నికలు సెమి ఫైనల్ గా తీసుకొని ప్రతి ప్రతి ఒక్క కార్యకర్త శివరాత్రి జాగారంలా అభ్యర్థి గెలుపుకు



కృషి చేయాలన్నారు. సిరిసిల్ల నియోజకవర్గంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి ఏ విధమైన మెజార్టీ సాధించారు అదే స్థాయిలో నరేందర్ రెడ్డి కి మెజార్టీ సాధించాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల గాను సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జిగా తనను నియమించినందున ప్రచారంలో ఏదైనా సమస్య ఉన్నపక్షంలో వారితో నేరుగా మాట్లాడుతానన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, జిల్లా నాయకులు సంగీతం శ్రీనాథ్, జిల్లా ఎన్ ఎస్ వి ఐ నాయకులు సాయి, అల్లం సాయి లతోపాటు పలు గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలలో నరేందర్ రెడ్డి ని భారీ మెజరిటీతో గెలిపించాలి

**-ఎమ్మెల్సీ బలుమూరు వెంకట్**

తంగళ్ళపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఫ్రెండ్స్ క్లబ్ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల మండల సమావేశం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్సీ బలమూరు వెంకట్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి లు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలలో నరేందర్ రెడ్డి ని భారీ మెజరిటీతో గెలిపించాలి అని అన్నారు. ప్రతి గ్రామంలో కార్యకర్తలు సైనికుల్లాగా పనిచేయాలని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త బాధ్యతగా తీసుకొని 90 ఓట్లు మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నరేందర్ రెడ్డికి పడేలా చొరవ తీసుకోవాలన్నారు. సంవత్సరకాలంలోనే ప్రజా ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అండగా నిలబడిందన్నారు. సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి ప్రతి కార్యకర్త తీసుకువెళ్లి తెలియజేయాలని అన్నారు. అనంతరం సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ బలమూరు వెంకట్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి లను మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మండల, యూత్ కాంగ్రెస్ నేతలు ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ, నాయకులు లింగాల భూపతి, పుర్మాని రామలింగారెడ్డి, వైద్య శివప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్, మోర రాజు, గుగ్గిల శ్రీకాంత్, మునిగల రాజు, మచ్చ శ్రీనివాస్, మోరా లక్ష్మీ రాజం, చెన్నమనేని ప్రశాంత్, చుక్క శేఖర్, ఎగురుల ప్రశాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పొన్నాల పరశురాములు, గుగ్గిల రాములు, ఆరెపల్లి బాలు, తిరుపతిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# త్వరితగతిన పంట సర్వే పూర్తి చేయాలి

**జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం**

గంభీరావుపేట, ప్రభాతవార్త:

త్వరితగతిన మండలంలో పంట సర్వే పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం ఆదేశించారు. బుధవారము గంభీరావుపేట మండలంలో పంట సర్వే తీరును పరిశీలించారు. అధికారులు పంట సర్వే ను పూర్తి చేయాలని కోరారు. అదేవిధంగా మండలంలోని ఫర్టిలైజర్స్ షాపులను తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి నాణ్యమైన విత్తనాలు ఎరువులు విక్రయించాలని కోరారు. షాపుల్లోని స్టాకును ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో నోటీసు బోర్డులో వివరించాలని ఆదేశించారు. మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలోని డిజిటల్ సర్వేను పరిశీలించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జమీల్ తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.



# సిరిసిల్ల వార్త

## భాజపా నూతన జిల్లా అధ్యక్షుడికి శుభాకాంక్షలు

**-మండల అధ్యక్షులు మాలోత్ లక్పతి నాయక్**

వీర్నపల్లి ప్రభాత వార్త:



భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన రెడ్డబోయిన గోపిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన భారతీయ జనతా పార్టీ వీర్నపల్లి మండల శాఖ అధ్యక్షులు మాలోత్ లక్పతి నాయక్ మండల ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు ముదిరాజ్, యువ మోర్చా మండల అధ్యక్షులు బండారి మహేష్ సీనియర్ నాయకులు, భానోత్ తిరుపతి నాయక్, బట్టు పిర్యా నాయక్, భానోత్ పెద్దరాజు నాయక్, మానాల రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పురుగు మందుల వినియోగంపై రైతులకు అవగాహన

తంగళ్ళపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:



తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో ట్రాక్టర్ బ్రాండ్ కంపెనీ ఆధ్వర్యంలో పురుగు మందుల వినియోగం పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు పై సూచనలు చేశారు. రైతులు పురుగు మందులు ఇళ్లలో నిల్వ చేయకూడదు, పిల్లలకు దూరంగా ఉంచాలి అని పేర్కొన్నారు. పురుగు మందులు ఉపయోగించిన తర్వాత వాటిని భూమిలో పాతి పెట్టాలి అని ట్రాక్టర్ బ్రాండ్ కంపెనీ సేల్స్ ఆఫీసర్ సిలువేణి ప్రశాంత్ రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు ప్రసాద్, శ్రీధర్, అనిల్, రైతులు తదితరులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలి

**-రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు శుకురొద్దీన్**

ఇల్లంతకుంట , ప్రభాతవార్త:

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ,ఆల్ బీసీ మైనార్టీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు శుకురొద్దీన్ బుధవారం పిలుపునిచ్చారు . ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి పరిచయం అవసరం లేని వ్యక్తి అని, కష్టపడి ఎదిగిన ఆయన విద్యారంగానికి అందించిన సేవలు మరువలేనివి అన్నారు. పేద విద్యార్థులకు ఫీజుల్లో రాయితితో పాటు విద్యా కుసుమాలను తయారు చేసిన గొప్ప వ్యక్తి అన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జమాల్ , సురేందర్ రెడ్డి , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్ , మచ్చ రాజేశం , మహమ్మద్ రఫీ , బాలయ్య , తాట్ల వీరేశం తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛదనం పచ్చదనంగా సిరిసిల్ల పట్టణం ఉండాలి

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**-సిరిసిల్ల పట్టణంలోని పలు వార్డులు, కొత్త చెరువు, రైతు బజార్ పరిశీలన**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



సిరిసిల్ల పట్టణం నిత్యం స్వచ్ఛత పచ్చదనముగా పరిశుభ్రంగా ఉండాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. సిరిసిల్ల పట్టణంలోని కొత్త చెరువు, పాత బస్టాండ్, సంజీవయ్య నగర్, పద్మ నగర్, వెంకంపేట, కార్గిల్ లేక్, కొత్త బస్టాండ్, రైతు బజార్, బైపాస్ రహదారులు, బతుకమ్మ ఘాట్ ను బుధవారం క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. సిరిసిల్ల ప్రధాన రహదారి మధ్యలోని డివైడర్ కు కావాల్సిన మరమ్మత్తులు, మొక్కల పెంపకం చేపట్టాలని సూచించారు. స్పెషల్ డ్రైవ్ చేపట్టి అన్ని ప్రధాన రహదారులు నిత్యం శుభ్రం చేయించాలని, కొత్త చెరువు పరిసరాలు శుభ్రం చేయించాలని, విద్యుత్, నీటి సరఫరా పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు . చెరువు వద్ద ఉన్న దుకాణాలను పరిశీలించాలని, కొత్త చెరువులోకి, ఇక్కడి నుంచి వరద నీరు వెళ్లేందుకు పనుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సంజీవయ్య జంక్షన్ అభివృద్ధికి డీపీఆర్ తయారు చేయాలని, పట్టణంలో ఏర్పాటు చేసిన హోర్డింగ్స్ అడ్వర్టైజ్మెంట్ పన్ను చెల్లించారా లేదా అని పరిశీలించాలని ఆదేశించారు. పన్ను చెల్లించకుండా ఆయా ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన వాటిని తొలగించాలని, పట్టణంలోని అన్ని మురుగు కాలువలు శుభ్రం చేయించాలని ఆదేశించారు. కార్గిల్ లేక్ పరిసరాలు శుభ్రం చేయించాలని, లేక్ కు కావాల్సిన మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని, అందంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. బతుకమ్మ ఘాట్ వద్ద ఉన్న షటర్లు అద్దెకు ఇచ్చేందుకు వేలం వేయాలని, రైతు బజార్ పరిసరాలు శుభ్రం చేయించాలని, ఆయా రోడ్లలో అనుమతి, లైసెన్స్ లేని దుకాణాలు తొలగించాలని సూచించారు. అన్ని దుకాణాల ట్రేడ్ లైసెన్స్ లు పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్ల వెంట, ఆయా ప్రదేశాల్లో నాటిన మొక్కలు సంరక్షించాలని సూచించారు. పందుల పెంపకం దారులతో సమావేశం ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఏఈ స్వామి, సిబ్బంది తదితరులు ఉన్నారు

# కన్నుల పండుగగా మడేలేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం

**- పాల్గొన్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- స్వామివారికి పట్టువస్త్రాల సమర్పణ, ప్రత్యేక పూజలు**

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ రజక సంఘం ఆధ్వర్యంలో శ్రీ శివ లింగ సహిత మడేలేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి కల్యాణ మహోత్సవం బుధవారం కన్నుల పండుగగా జరిగింది. ఈ కల్యాణ మహోత్సవంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ముందుగా స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రజకుల ఆరాధ్య దైవం శ్రీ మడేలేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో నామినేషన్ వేసిన సందర్భంలో మడేలేశ్వర స్వామివారిని దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించి, ఇక్కడి నుంచి నామినేషన్ వేయడం జరిగిందని, తన గెలుపులో రజకుల పాత్ర ఎంతో ఉందని అన్నారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలపై ఉండాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండేలా దీవించాలని స్వామివారిని వేడుకున్నారు.

వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నానని, గుడి చెరువు, మూలవాడులోకి మురికి నీరు చేరకుండా 9 కోట్లపై చిలుకు నిధులతో ప్రత్యేక ప్రణాళికలు రూపొందించడం జరిగిందని అన్నారు. తిప్పాపూర్ మూడవ బ్రిడ్జి నిర్మాణం ఎన్నికల కోడ్ ముగియగాఏ పనులు ప్రారంభం అవుతాయని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మహాశివరాత్రికి ఆహ్వానించామని, అదేవిధంగా ఎంతో కాలం నుంచి వేములవాడ ప్రజలు ఎదురుచూస్తున్న రోడ్డు వెడల్పు భూసేకరణ కోసం నిధులు విడుదల చేయాలని



కోరినట్లు తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి గుడి పనుల విషయంపై ఆరా తీశారని, గత ప్రభుత్వంలా పనుల్లో జాప్యం చేయకుండా ఆలయ విస్తరణ పనులు శరవేగంగా పూర్తి చేయాలని తెలిపారని, దేవాలయ అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అన్నారు. గత ప్రభుత్వంలా ఆడంబరాలకు పోకుండా రాజన్న భక్తులకు మెరుగైన వసతులు, దర్శనం కల్పించేలా ఆలయ అభివృద్ధి చేపడుతున్నామని, రానున్న రోజుల్లో వేములవాడతోపాటు నియోజక వర్గ అభివృద్ధి ప్రత్యేక కృషి చేస్తానని అన్నారు.

# ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా కృషి

**-రామగిరి మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

రామగిరి ప్రభాతవార్త ఫిబ్రవరి 19:



ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. రామగిరి మండలం పన్నూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, రత్నాపూర్ గ్రామంలోని మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాల, నాగేపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ,అంగన్వాడీ కేంద్రం, రామయపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,అంగన్వాడి కేంద్రం , బేగంపేట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తహసిల్దార్ కార్యాలయం, పన్నూర్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం, లను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో విద్యార్థులకు అవసరమైన వాటర్ హీటర్లు అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు. కస్తూర్బా గాంధీ విద్యాలయం మూడు వైపుల కాంపౌండ్ వాల్ ఏర్పాటు, డ్యూయల్ డెస్క్ లకు ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా చర్యలు తీసుకోవాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పిల్లలకు అర్థమయ్యే విధంగా పాఠ్యాంశాలను బోధించాలని, ప్రతి ఉపాధ్యాయుడు ఉత్తమమైన బోధన పద్ధతులను అనుసరించాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమమైన ఫలితాలను సాధించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. బేగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎన్.సి.డి స్క్రీనింగ్ 100 శాతం పూర్తి చేయాలని సూచించారు. ఎన్.సి.డి. సర్వే చేసిన ప్రతి ఒక్కరికి అబా నెంబర్ జెనరేట్ చేయాలని అన్నారు. మాతా శిశు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరిపేలా తల్లులను ప్రోత్సహించాలని, పిల్లలకు టీకాలు సరిగా అందులో ఉండేలా చూడాలని, ఆర్.బి.ఎస్.కే ద్వారా పిల్లలకు వైద్య పరీక్షలు సక్రమంగా జరపాలని, అనేమియా నిర్మూలనకు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని, అనేమీయాతో బాధపడుతున్న వారికి అవసరమైన చికిత్స అందించాలని అన్నారు. రామగిరి మండలం మేడిపల్లి గ్రామంలో పారిశ్రామిక పార్క్ ఏర్పాటుకు జారీ చేసిన ప్రాథమిక భూసేకరణ నోటిఫికేషన్ సంబంధించి ఎంజాయ్మెంట్ సర్వే చేసి రికార్డ్ నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. జాతీయ రహదారి పెండింగ్ ట్రెంచ్ కటింగ్ పూర్తి చేయాలని, ఎవరికైనా పేమెంట్స్ పెండింగ్ ఉంటే తక్షణమే పూర్తి చేయాలని అన్నారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీవో సురేష్, తహసిల్దార్ సుమన్, ఎంపీడీవో శైలజా రాణి, ఎంఈఓ కొమురయ్య, ఎంపీ ఓ ఉమేష్, డాక్టర్ రవి సింగ్, డాక్టర్ ప్రవీణ్ కుమార్, సి.హెచ్.ఓ భరత్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకారం చుట్టుకుంది... పెళ్లి పుస్తకం..

**జమ్మికుంటలో 32పేజీలతో ఆహ్వాన పత్రిక..**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:




మానవ జీవితంలో.. పెళ్లంటే నూరేళ్ల పంట అంటారు మన పెద్దలు. మనదేశంలో హిందూ ధర్మ వివాహ వ్యవస్థకు ప్రపంచ దేశాలలో ఎంతో ఆధారణ.. అభిమానం, గౌరవంతో భారతీయ సంస్కృతి ఉట్టిపడుతుంది. అలాంటిది మన భారతీయ సనాతనం ధర్మాన్ని అనుసరించి, పుట్టిన ప్రతి మనిషి చేయవల్సిన విధులు (సంస్కారాలు) ఎన్నో ఉన్నాయి. ఈ పనులను ఎలా ఆచరించాలో, ఎలా సంస్కారవంతులు కావాలో.. మన మహర్షులు ఆచారించి, ఆచారాలను శాస్త్రబద్దం చేసి, మనకు అందించారు. ఆనాటి నుండి నేటి వరకు హిందూ వివాహ ధర్మాన్ని ఆచారిస్తూ, పాటిస్తూ మానవ సమాజంలో స్త్రీ, పురుషుల బందాలకు చక్కని రూపాన్ని, గౌరవాన్ని, దాని అర్దాన్ని, పరమార్దాన్ని తెలియపరుస్తూ ఈ పెళ్లినే ఉద్వాహనం, వివాహం, కళ్యాణం, పానిగ్రహణం లాంటి అనేక పేర్లతో పిలుస్తు ఉంటాం. అక్షరాల గతంలో ఎన్నడు కనివిని ఎరుగని రీతిలో కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో వివాహ శుభ పత్రికను 32పేజీలతో ప్రచురించి, కళ్యాణం అన్న పదానికి జీవిత నిర్వచనాన్ని పట్టణంలోని సుద్దాల శ్రీదేవి-శ్రీనివాస్ దంపతులు తన కూతురు వివాహ సందర్భంగా ప్రచురించిన ఈ పెళ్లి పుస్తకం జమ్మికుంట మండలంతో పాటు అనేక ప్రాంతాలలో అన్ని వర్గాల మన్నలను పొందుతూ, కొనియాడుతున్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. ఈ 32పేజీల వివాహ విశిష్టతను తెలిపే పుస్తకాన్ని ముద్రించి, బంధు మిత్రులకు అందజేస్తూ, ఆ దంపతులు ఈ నెల 23వ తేది ఆదివారం రోజున నూతన దంపతులను ఆశీర్వదించాలంటూ వారు పంచుతున్న పెళ్లి పుస్తకం చర్చనీయాంశంగా మారింది.

పెళ్లి అంటే.. ఓ సందడి, పెళ్లి అంటే ఓ వేడుక, స్వాగతాలు, పెద్దల, చిన్నల పలకరింపులు, పన్నిటి చిలకరింపులు, పరిహాస పులకరింపులు, మంత్రాలు, మంగళ వాయిద్యాలు, పసందైన వియ్యాల వారి విందులు, పసుపు పారాణి, గొరింటాకు, పట్టుబట్టలు, పూల పరిమళాలు, తేనేటి విందులు, ఉపహారాలు, పలహారాలు, మధుర పానియాలు, పానకాలు, పులనావిడులు, హడవిడులు ఇవన్ని మనందరికి తెలిసినవే. మానవ జీవితంలో పెళ్లి అనేది ఒక ప్రధాన ఘట్టం. అందులో పెద్దలు చెప్పినవిధంగా సామాజిక కట్టుబాట్లకు లోబడి ఆ దంపతులు పండించుకుంటే పెళ్లి నిజంగా కలియుగంలో నూరేళ్ల పంటే అవుతుంది. ఆ 32పేజీలలో నిశ్చయ తాంబులాలు, పానిగ్రహ సుముర్త పత్రిక అందజేయుట, నాంది ముఖం, పెళ్లి కుమార్తెను చేయుట, పెళ్లి కుమారున్ని తయారు చేయుట, సమావర్తనం.. స్నాతకము, కాశియాత్ర, రక్షబంధనం, బాసికపూజ-ధారణ, నవగ్రహ పూజ, మధుపర్కం, ప్రేలాగంప(వధువును గంపలో తెచ్చుట), తెరసెల్లా, కన్యాదానం, సుముహుర్త, కన్యాఫలం, జీలకర్ర-బెల్లం ప్రాముఖ్యత, మాంగాళ్యపూజ, తలంబ్రాలు, బ్రహ్మముడి, సన్నెకల్లు-త్రొక్కించుట, పాదాపీడన (కాళ్ల తొక్కించుట), ఉంగరాలు తీయడం, సూర్యదర్శనం, దృవదర్శనం-అరుంధతి దర్శనం, అప్పగింతలు, సప్తపది (ఏడు అడుగులు వేయడం), పెళ్లి పాట, వదిన-మరదలు హాస్యపు పాట, మంగళహారతి, వియ్యపుల బంతి హాస్యపు పాట, తలంబ్రాల పాట, అప్పగింతల పాటలతో 32పేజీల వివాహ తంతును మూడు గంటల పాటే జరిగే వివాహ కార్యక్రమాన్ని హిందూ ధర్మ ప్రకారంగా, వివాహం చేసుకునే యువతి, యువకులు ఆచారించి, జీవితాన్ని పూలపాన్పుగా మార్చుకునే విధివిధానాలను ప్రచురింపజేసి, ఆహ్వానపత్రికలు అందజేస్తున్న జమ్మికుంటలోని సుద్దాల కుటుంబీకులను అన్ని వర్గాల ప్రజలు వారి పెళ్లి పత్రిక తీరుతెన్నులను ప్రశంసిస్తున్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి ఉత్సవాలు

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



వేములవాడ అర్బన్ మండల అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి ఉత్స వాలు వేములవాడ అర్బన్ మండలంలోని ఆరెపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో అర్బన్ అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్, సిల్వేని ప్రశాంత్, గుండెకర్ల లక్ష్మన్, సోలంకి అరవింద్, సిల్వేని అనురాజ్, నడిగొట్ల రాజేష్, నర్సింగోజు శంకర్, ఎరుగోక్కుల రమేష్, చల్ల నర్సయ్య, గంట మహేష్, రెడ్డవెని రాజు, నాగుల సురేష్, కర్రె పవన్, ప్రశాంత్ యాదవ్, సంజీవ్ రెడ్డి, పోచంపల్లి భాను, ఆరెపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇంటర్,టెన్త్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ కలెక్టర్ పమేలా సత్పతి**

*కరీంనగర్,ప్రభాతవార్త:*

వచ్చే నెలలో నిర్వహించనున్న ఇంటర్ పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ఇంటర్ పదవ తరగతి పరీక్షల నిర్వహణపై బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈసారి ఇంటర్మీడియట్ పరీక్షల కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. హైదరాబాద్ నుండి ఇంటర్ పరీక్షల పర్యవేక్షణ ఉంటుందని అన్నారు. చీఫ్ సూపరిండెంట్ మినహా ఎవరికీ సెల్ ఫోన్ అనుమతి లేదని తెలిపారు. ప్రశ్నపత్రాలను కేంద్రాలకు తరలించే సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఇతరులు ఎవరూ కూడా పరీక్షా కేంద్రాల్లో ఉండరాదని, గుర్తింపు పొందిన వారిని తప్ప ఎవరినీ కేంద్రాలకు అనుమతించరాదని ఆదేశించారు.పదవ తరగతి, ఇంటర్ పరీక్షల నేపథ్యంలో పరీక్షలు జరిగే తేదీల్లో ప్రత్యేక బస్సులను నడపాలని కలెక్టర్ ఆర్టీసీ అధికారులకు సూచించారు. పరీక్ష వేళల్లో విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. సమయానికి పరీక్ష కేంద్రానికి చేరేలా ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా చూడాలని పోలీసులను కోరారు. వైద్య శాఖ అధికారులు పరీక్షా కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలను సూచించే బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మార్చి 5 నుండి 22 వరకు ఇంటర్ పరీక్షలు జరగనున్నాయన్నారు. ప్రథమ సంవత్సరం 17799, ద్వితీయ సంవత్సరానికి 17763 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. మొత్తం 58 సెంటర్లు ఏర్పాటు చేశామని కరీంనగర్లో 37 సెంటర్లు ఉన్నాయని అన్నారు. జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు మాట్లాడుతూ వచ్చే నెల 21 నుండి ఏప్రిల్ నాలుగో తేదీ వరకు పదవ తరగతి పరీక్షలు జరుగుతాయని తెలిపారు జిల్లాలు 73 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని మొత్తం 12,516 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు,డిఎంహెచ్ ఓ వెంకటరమణ, ఆర్టీసీ, పోలీసు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.




## హిందువుల ఐక్యతే ఛత్రపతి శివాజీ జీవిత సందేశంకేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

*కరీంనగర్,ప్రభాతవార్త:*

హిందువుల ఐక్యతే ఛత్రపతి శివాజీ జీవిత సందేశమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. హిందూ రాజ్య స్థాపన కోసం, హిందూ ధర్మ పరిరక్షణ కోసం జీవితాంతం పాటుపడిన మహనీయుడు శివాజీ అని కొనియాడారు. ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్,బుధవారం కరీంనగర్ లోని తన కార్యాలయంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డితో కలిసి శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మీడియాకు ప్రకటన విడుదల చేశారు. శివాజీ మహారాజ్ జీవితం నుండి మనం స్ఫూర్తి పొందాల్సిన ప్రధాన అంశం హిందూ ఐక్యత అన్నారు. హిందువులందరూ సంఘటితంగా లేకపోతే ఎట్లాంటి ప్రమాదాలు వస్తాయనేది ఆ రోజే శివాజీ చెప్పారన్నారు.హిందూ సమాజాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలు ఆనాటి నుండి ఈనాటి దాకా జరుగుతూనే ఉన్నయన్నారు. శివాజీ మహారాజ్ చరిత్ర మీ అందరికీ తెలుసు,శివాజీ మహారాజ్ అందరిలాంటి మామూలు రాజు కాదు. అందరి రాజవంశీయుల్లాగే వారసత్వంతో సింహాసనం మీద కూర్చోలేదన్నారు మొఘల్స్ చక్రవర్తులు ఆనాడు మత దురహంకారంతో భరతమాత మీద, హిందూ ధర్మం మీద దాడులు చేస్తుంటే ఎదిరించిన వీరుడు శివాజీ అని కొనియాడారు. తల్లి జిజియా బాయి, గురువు బాటలో నడిచిన శివాజీ హిందూ ధర్మ రక్షణ కోసం తన చివరి శ్వాస వరకు పోరాడారు. తన 17వ ఏటనే యుద్ధ భూమిలోకి అడుగుపెట్టి శత్రువులను చీల్చి చెండాడిన యోధుడు అని అన్నారు. ఔరంగజేబుకు చుక్కలు చూపించి హిందూ రాజ్యాన్ని స్థాపించిన మహనీయుడు, శివాజీ మహారాజ్ చరిత్ర నుండి నేటి తరం స్ఫూర్తి పొందాల్సిన అంశాలెన్నో ఉన్నాయన్నారు.శివాజీ మహారాజ్ స్ఫూర్తితో మనమంతా ఐక్యంగా ఉండాలె,హిందువులంతా ఐక్యంగా ఉండటమే శివాజీ మహారాజ్ కు నిజమైన నివాళి అని చెప్పారు. జబ్బాపూర్ ఘటనపట్ల బండి సంజయ్ దిగ్భ్రాంతి: వర్గల్ మండలం జబ్బాపూర్ గ్రామంలో ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా జెండా ఎగరేస్తుండగా అనుకోకుండా కరెంట్ వైర్లను తాకి నిప్పు రవ్వలు చెలరేగడడంతో ప్రశాంత్ అనే యువకుడు మరణించడంపట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రశాంత్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ ఘటనలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను కోరారు.

## రైతు సమస్యల పరిష్కారమే సర్కార్ లక్ష్యం

**కాంగ్రెస్ ప్రభుత్వం పై బిఆర్ఎస్ కుట్ర..**

**అసత్యపు ప్రచారాన్ని రైతన్నలు నమ్మొద్దు..**

**మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ..**

*మానకొండూర్, ప్రభాతవార్త :*

రైతు సమస్యలను పరిష్కరించడమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యమని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణఖిప్రభాతవార్త ఖి తో మాట్లాడుతూ... మానకొండూరు నియోజకవర్గం పరిధి గ్రామాలలో రైతులకు ఎరువులు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం తగు చర్యలు చేపట్టిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పై బిఆర్ఎస్ నేతలు కుట్ర చేస్తూ యూరియా గ్రామాలలో అందు బాటులో లేదని అసత్యపు ఆరోపణలు చేయడం సరైంది కాదని హెచ్చరి ంచారు. మానకొండూరు మండల పరిధిలోని సొసైటీ ద్వారా ప్రతి గ్రామంలో రైతులకు ఎరువులు, యూరియా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సమస్య పరిష్కారం కోసం తక్షణమే చర్యలు చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు. రైతులు ఆందోళన చెందవద్దని ప్రతి రైతుకు సరిపడే యూరియా, ఎరువులను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.



రైతులను ఆసరా చేసుకుని ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే హెచ్చరించారు. గత రెండు రోజుల్లో మండలంలోని ప్రతి గ్రామ రైతులకు సరిపడే యూరియాను అందించామని, రైతుల అవసరాలను బట్టి యూరియాను ఆయా గ్రామాలకు సంబంధిత జిల్లా అధికారులతో మాట్లాడి ఎరువులను తెప్పించడం జరుగుతుందని తెలిపారు. రైతులు అవసరాన్ని బట్టి యూరియాను తీసుకువెళ్లాలని, రాబోయే రోజుల్లో యూరియా దొరుకుతుందో లేదో అని రైతులు ఆందోళన చెందవద్దన్నారు. రైతులకు అండగా కాంగ్రెస్ ఉందన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని రైతులను ఎమ్మెల్యే కోరారు.

## ఈబైక్ షోరూమ్ ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి....

*తిమ్మాపూర్ ప్రభాత వార్త :*

గన్నేరువరం మండల కేంద్రంలో శ్రీ విహార్ ఎలక్ట్రికల్ బైక్ షోరూమ్ ను మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎలక్ట్రిక్ వాహనాలకు ఆదరణ పెరుగుతోందన్నారు. పెట్రోల్, డీజిల్తో నడిచే వాహనాలకు ప్రత్యామ్నా యంగా ప్రజలు ఈవీలపై మొగ్గు చూపుతున్నారని ఆయన పేర్కొన్నారు. అందుకే రోజురోజుకు ఎలక్ట్రిక్ బైక్ లకు డిమాండ్ పెరుగుతోందన్నారు. డిమాండ్ కు అనుగుణంగా తయారీ సంస్థలు కొత్త ఫీచర్లతో అనేక మోడళ్లను మార్కెట్ లోకి ప్రవేశపెడుతున్నాయని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో విహార్ ఎలక్ట్రికల్ బైక్ షోరూమ్ యజమాని బుర్ర శ్రీధర్, గన్నేరువరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ జిల్లా నాయకులు పులి కృష్ణ, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, అంతగిరి వినయ్ కుమార్, అనంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చింతల శ్రీధర్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బుర్ర శ్రీకాంత్ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాతంగి అనిల్ , పార్టీ నాయకులు బొడ్డు సునిల్, దొగ్గని ప్రదీప్,నల్ల చంద్రారెడ్డి, తిరుపతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి బైక్ డ్రైవ్ చేశారు.



# కరీంనగర్ వార్త

## విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలి

*చిగురుమామిడి, ప్రభాత వార్త*

చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూరు లో గల మోడల్ స్కూల్ లో మహిళా శిశు సంరక్షక శాఖా వారి ఆధ్వర్యంలో మంగళవారం రోజున విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఇందులో




భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రతినిధులు కవిత, శైలజ మాట్లాడుతూ విద్యార్థులపై సోషల్ మీడియా ప్రభావం ఏ విధంగా ఉంటుందో, విద్యార్థులు వారి బంగారు భవిష్యత్తును ఏ విధంగా కోల్పోతున్నారో వాస్తవిక సంఘటనల ఆధారంగా వివరించడం జరిగింది. మత్తు పదార్థాల బారిన పడకుండా బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని వారు కోరారు. ముఖ్యంగా బాల్య కాలం లో అయినటువంటి చెడు అలవాట్లు జీవితాన్ని నాశనం చేస్తాయని, మత్తుకు ఒకసారి బానిస అయితే తిరిగి కోలోకోలేని పరిస్థితి ఎదురవుతుందని, జీవితం చిన్నా భిన్నం అవుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్, తెలుగు ఉపాధ్యాయ బృందం సరిత ఝాన్సీ, పావని, రమ్య పాల్గొన్నారు

## జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని హామీ

*తిమ్మాపూర్, ప్రభాత వార్త :*

జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్.ఎం.డి కాలనీలో గల ఎమ్మెల్యే కార్యాలయంలో యూనియన్ జిల్లా ఈసీ మెంబర్ సిరిసిల్ల అనిల్ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బత్తుల రాకేష్ సభ్యులతో కలసి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ ఐజేయూ 2025 సంవత్సర డైరీని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు నియోజకవర్గంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొట్టు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు నాగెల్లి ఆంజనేయులు, సీనియర్ రిపోర్టర్లు నల్ల వెంకటేష్,కోరేపు అనిల్,లంక స్వామి,బొమ్మిడి విజయ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, డీసీసీ కార్యాలయ ఇన్చార్జి గోపు మల్లారెడ్డి, బెజ్జంకి మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆశిక్ పాషా పాల్గొన్నారు..



# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలి

**ఎమ్మెల్యే విజయ రమణారావు**

కాల్వశ్రీరాంపూర్ ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం మండల స్థాయి నాయకులు కలిసికట్టుగా పనిచేసి ఆయన గెలిపినకు కృషి చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు మండల కేంద్రంలో బుధవారం రోజున రేబివి ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి "అల్ఫోర్స్" డా. వూట్కూరి నరేందర్ రెడ్డి కరపత్రాన్ని స్థానికనాయకులతో, పట్టభద్రులతో కలిసి ఆవిష్కరిం చారు అనంతరం ఆయన మాట్లాడుతూ...ప్రతి ఒక్క పట్టభద్రునికి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసే విధంగా ఇంటి ఇంటికి తిరిగి ప్రచారం నిర్వహించాలని సూచించారు. సంవత్సరం కాలంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువతకు అందించిన ఉద్యోగాలు రానున్న రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలను క్లుప్తంగా వివరించి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సదయ్య, ఎండి మునీర్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ రాజమల్లు, ఎండి సజ్జు, దొంకిన మొగిలి పనాస మల్లయ్య రావి సదానందం పనాస మల్లయ్య ఆరెల్లి రమేష్, కొత్తూరు ముండయ్య, మాదాసి సతీష్, ఈద సత్యనారాయణ ,గాజుల మోహన్, జిన్న రామ చంద్రన్ రెడ్డి, బంగారు రమేష్ ,దేవేందర్రావు, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు నాయకులు, కార్యకర్తలు, పట్ట ద్రులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్థి విజయం సాధిస్తే మరిన్ని అవకాశాలు

**బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి విజయం సాధిస్తే రాష్ట్రంలోని యువతకు, ఉద్యోగస్తులకి మరిన్ని అవకాశాలు అందుబాటులోకి వస్తాయని బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌ఛార్జి గుండబోయిన భూమయ్య ఆధ్వర్యంలో జనగామ మండలంలోని పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి పాల్గొని పట్టభద్రులు, ఉపాధ్యాయ ఓటర్లను కలిసి బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్యే అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్యకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ బిజెపి యువతకు, విద్యావంతులకు ప్రాధాన్యతనిస్తూ దేశ అభివృద్ధికి కృషి చేస్తోంది అన్నారు. బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా విద్య, ఉపాధి, అభివృద్ధి రంగాలలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిందని, రాష్ట్రంలో కూడా బిజెపి బలమైన శక్తిగా ఎదిగి, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. ఈ ఎన్నికల్లో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఓటర్లు అర్హత గల అభ్యర్థిని ఎన్నుకోవడం చాలా ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ప్రభారి అరవింద్ రెడ్డి, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ రామగుండం ఇన్‌ఛార్జి మచ్చ విశ్వాస్, రాదండి శ్రీనాథ్, గుండబోయిన సంతోష్, బియ్యాల మహేందర్, జక్కుల ప్రవీణ్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అమలు పరచాలని సిఎంకు పోస్టుకార్డులు

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో సుమారు 200 పోస్టు కార్డులను గోదావరిఖనిలోని తపాలా కార్యాలయం నుంచి బుధవారం ముఖ్యమంత్రికి పోస్టు ద్వారా పంపారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు తోడేటి శంకర్ గౌడ్, బొడ్డు రవీందర్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం గల్లీ నుండి ఢల్లీ దాకా తొలి, మలిదశ ఉద్యమాల్లో పాల్గొన్న ఉద్యమ కారులందరికి న్యాయం చేయాలని, కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయినా వెంటనే ఉద్యమకారులకు తగిన న్యాయం చేస్తామని ఇచ్చిన హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చా విస్మరించిందని అన్నారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలంతోపాటు 25 వేల రూపాయల పెన్షన్, హెల్త్ కార్డులు, ఎఫ్ఐఆర్ నమోదైన ప్రతి ఉద్యమకారుడికి ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయల ఆర్థిక సాయం తదితర హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫోరం నాయకులు అనుముల కళావతి, కనుకుంట్ల రమేష్, ఈదునూరి నర్సింగ్, కోరే శంకర్, దాసరి శంకర్, సీత, కర్రావుల ఓదెలు, దిగువ యాదగిరి, జనగామ స్వామి, మల్లేశం, బండారు శ్రీనివాస్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఛత్రపతి శివాజీ జయంతిని అరె కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక జిఎం కార్యాలయం వద్ద ఉన్న ఛత్రపతి శివాజీ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హాజరై ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం కేక్ కట్ చేసి పంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి పాలకులందరికీ ఆదర్శప్రాయం ఛత్రపతి శివాజీ అని అన్నారు. ఛత్రపతి శివాజీ తన పాలనలో కుల మతాలను సమాన దృష్టితో చూశారన్నారు. హిందూ ముస్లిం అనే బేధ భావాలు లేకుండా దేవాలయాలు, మసీదులను పునరుద్ధరించారని, కానీ కొంత మంది ఛాందసవాదులు శివాజీని హిందూ రాజుగా అభివర్ణిస్తురని అన్నారు. భారతీయులంతా సోదర భావంతో మెలగాలని అన్నారు. ప్రజలందరూ పరమత సహనం పాటించాలని సూచించారు. గడప లోపలే మనకు కులం, మతం ఉంటాయని, గడప దాటితే మనమంతా భారతీయులమని అన్నారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. అరె కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆదర్శందే మోహన్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహాంకాళి స్వామి, అరె కుల సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఆదర్శందే సమ్మారావు, సంఘ సభ్యులు డ్యాగం చంద్రమోహన్, లింగారావ్, వీరన్న, రాజేశ్వర్ రావు, రవి, కాంగ్రెస్ నాయకులు గట్ల రమేష్ తదితరులున్నారు.

# పత్తి క్వింటాల్ గరిష్ట ధర రూ. 6950

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ యార్డుకు కాటన్ విడి పత్తి 82 క్వింటాళ్లు 12 వాహనాలలో బుధవారం రైతులు విక్రయానికి తీసుకువచ్చారు. గరిష్ట ధర రూ. 69 50, మోడల్ ధర రూ. 6850, కనిష్ట ధర రూ. 6600 పలికింది. కాటన్ బ్యాగ్స్ లలో 10 క్వింటాళ్లు ఐదుగురు రైతులు విక్రయానికి తీసుకువచ్చారు. గరిష్ట ధర రూ. 6300, మోడల్ ధర రూ. 5600, కనిష్ట ధర రూ. 5,500 పలికిందని మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఆర్. మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు.

## పెద్దపల్లి వార్త

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

జూలపల్లి, ప్రభాతవార్త:



ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రోజున పెద్దపల్లి నియోజకవర్గం జూలపల్లి మండలం కేంద్రంలో గ్రాడ్యుయేట్ ఓటర్ లను కలిసి నిరంతరం ప్రజల తరుపున నిలబడే కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ బిజెపి అభ్యర్థి సి. అంజి రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించవలసిందిగా మండల అధ్యక్షులు కొప్పుల మహేష్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కో కన్వీనర్ ఆవుల రాజు, బిజెపి సీనియర్ నాయకులు గుడిపాటి సంతోష్ రెడ్డి, భూసారపు రవీందర్ గౌడ్, సాంబారి శ్రీనివాస్, నాగునూరి సురేష్, చొప్పరి సంతోష్, బూత్ అధ్యక్షులు గణవేణి అజయ్, అశోక్, సాగర్, రమేష్, శివ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలు నిర్మించుకున్న ఇండ్లకు కనీస సౌకర్యాలు కల్పించండి

**-ఎమ్మెల్యేకు సిపిఎం జిల్లా నాయకత్వం విజ్ఞప్తి**

గోదావరిఖని, ప్రభాతవార్త:



ప్రభుత్వ స్థలాల్లో పేదలు నిర్మించుకున్న ఇండ్లకు కనీస సౌకర్యాలు కల్పించాలని సిపిఎం జిల్లా నాయకత్వం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం కలిసి వినతి పత్రాన్ని అందజేసి, విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య మాట్లాడుతూ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రెండు సంవత్సరాల క్రితం సిపిఎం ఆధ్వర్యంలో భూపోరాటం నిర్వహించగా, ఇండ్లు లేని పేదలకు ప్రభుత్వ స్థలాల్లో మల్లు స్వరాజ్యం కాలనీ, భగత్ సింగ్ కాలనీ, పి.కె.రామయ్య కాలనీ, జంగాలపల్లిలలో సుమారు 600 మంది ఇండ్లు నిర్మించుకుని నివాసం ఉంటున్నారని అన్నారు. వీరికి మంచి నీరు, కరెంట్ సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వేసవి కాలం ప్రారంభం అయినందున మంచి నీటికీ ఇబ్బందులు కాకుండా మున్సిపల్ టాంకర్ ద్వారా నీటి సరఫరా చేయించాలని కోరారు. అదేవిధంగా అక్కడి ప్రజలకు కరెంట్ సౌకరం కల్పించాలని కోరారు. దీంతోపాటు ఇంటి నెంబర్లు, ఇంటి పట్టాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దీనికి ఎమ్మెల్యే స్పందించి పేదలు నిర్మించుకున్న ఇండ్లకు కనీస సౌకర్యాలు కల్పిస్తామని, ఇంటి నెంబర్లు, ఇంటి పట్టాలు ఇవ్వడానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఎమ్మెల్యే ఇవ్వడంతో సిపిఎం జిల్లా బృందం కృతజ్ఞతలు తెలిపింది. ఎమ్మెల్యేని కలిసిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి, ఎ.మహేశ్వరి, ఎం.రామాచారి, జిల్లా కమిటీ సభ్యులు నాంసాని శంకర్, మేదరి సారయ్య, ఎన్.బిక్షపతి పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త,

ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ చొప్పదండి మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ చొప్పదండి మండల అధ్యక్షులు పడకంటి క్రిష్ణ మాట్లాడుతూ హిందూ ధర్మపరిరక్షణ కోసం 17 ఏళ్లకే శత్రువు వెన్నులో వణుకు పుట్టించిన గొప్ప యోధుడని, మొఘలులు సైతం వెనుకాడే విధంగా లక్ష సైన్యాన్ని తయారు చేసిన సమర్థుడని, 27 ఏళ్ళపాటు యుద్ధభూమిలో వెన్నుచూపని శత్రుభయంకరుడిగా, హైందవజాతి రక్షణే ధ్యేయంగా విధర్మీయుల గుండెల్లో నిద్రించిన ధీరుడని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు చేపూరి సత్యనారాయణ, కటుకం మహేష్, యెన్నం మునిందర్, చెట్టిపెల్లి కిషన్, మంచికట్ల మల్లేష్ బత్తిని ప్రశాంత్, చిల్ల శ్రావణ్, ఒరుగంటి విష్ణువర్ధన్,



గుండేటి శివశంకర్, తాడూరి రామకృష్ణ, శివకృష్ణ, జిట్ట కుమార్, అనుకారి సాయికృష్ణ, అనుమాండ్ల కోటేష్, గంగు సంపత్, అడెపు సురేష్, దుంపేటి కొండయ్య, జాగిరి రాజేందర్, ఎలిగేటి సుమన్ తదితరులు ఉన్నారు.

# చొప్పదండి వార్త



## ముత్యంపేటలో బేటి బచావో బేటి పడావో

మల్యాల, ప్రభాతవార్త



జిల్లా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మల్యాల మండలం, ముత్యంపేటలో బుధవారం భేటీ బచావో బేటి పడావో 10 సంవత్సరాల వారోత్సవాల్లో భాగంగా బాలికలు ,మహిళల హక్కుల పై అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా సిడిపిఓ వీరలక్ష్మి మాట్లాడుతూ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టారీత్యా నే రమని బాలికలను బాలురతో సమానంగా పోషించాలని తల్లిదండ్రులు వారి ఆరోగ్యం, విద్య పట్ల శ్రద్ధ వహించి క్రమశిక్షణతో ఎదిగే విధంగా శ్రద్ధ వహించాలన్నారు, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ ద్వారా మిషన్ శక్తి ,మహిళా సాధికారత సఖి కేంద్రం 181, జిల్లా బాలల పరిరక్షణ విభాగం చైల్డ్ హెల్ప్ లైన్ 1098 అందిస్తున్న పలు రకాల సేవలపై ఈ సందర్భంగా వివరించారు, కార్యక్రమంలో ఏ సి డి పి ఓ అరవింద వైద్య సిబ్బంది నాగలక్ష్మి అంగన్వాడి సూపర్వైజర్ లు పవిత్ర, శారద , మహిళా సాధికారత కేంద్రం టీం సభ్యులతో పాటు అంగన్వాడి కార్యకర్తలు మహిళలు గర్భిణీలు పాల్గొన్నారు

## గీర్వాణి పాఠశాలలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త..

చొప్పదండి పట్టణంలోని గీర్వాణి విద్యాలయంలో చత్రపతి శివాజీ జన్మ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కొండ గంగయ్య మాట్లాడుతూ శివాజీ భారతదేశ యోధులలో గొప్ప వారని, మొగలు సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడి హిందూ, మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించారని, ఇతని ధైర్య సాహసాలు, వ్యూహాత్మక ప్రతిభ, స్త్రీల పట్ల గౌరవం కీర్తించదగినవని, భారతదేశ చరిత్రలో ఇతని పేరు చిరస్థాయిగా నిలపడం జరిగిందని, ఇతనిని భారత నావికాదళ పితా మహుడని పిలుస్తారని, అతని ధైర్య సాహసాలు మీరు కూడా అలవర్చు కోవాలని విద్యార్థులందరికీ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో



ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత పాఠశాల కోఆర్డినేటర్స్ కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్ ఉపాధ్యాయులు సుమలత, సిరి చందన కీర్తి ప్రియ అక్షయ సంజన అనూష వనజ యోగ మాస్టర్ సత్తినేని శ్రీనివాస్ గారు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలు

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలంలో శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలను మంగళ వారం ఘనంగా నిర్వహించారు, నూకపల్లిలోని శివాజీ సేన ఆధ్వర్యంలో శివాజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు, మండల కేంద్రం లోని శివాజీ విగ్రహం , కటికేవాడలో కూడా శివాజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు, కార్యక్రమంలో పోతారం సింగిల్ విండో చైర్మన్ సాగర రావు, నూకపల్లి మాజీ ఉప సర్పంచ్ నూలుగొండ సురేష్, దొంతర వేణు శేఖర్, శివసేన సభ్యులు శ్రీకాంత్ అంజి సాయి అరవింద్ చందు మహేష్ అరుణ్ తరుణ్ రాజమోళి శ్రీమన్, మల్యాల లో నాంతాబాద్ శంకర్ కరబూజ చక్రం బాలే సంజీవ్ తదితర పాల్గొన్నారు

## ఎస్ఎఫ్ఐ కమలాపూర్ మండల కమిటి ఎన్నిక

**కమలాపూర్, ప్రభాత వార్త:** హన్మకొండ జిల్లా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కమలాపూర్ మండల మహాసభ సందర్భంగా విద్యార్థులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ హాజరయ్యాడు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి ఎస్ఎఫ్ఐ కమలాపూర్ మండల



కమిటిని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఇట్టి ఎన్నికలో కమలాపూర్ మండల అధ్యక్షుడిగా గండి వినయ్, ఉపాధ్యక్షుడిగా నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా శివ తేజ, సహాయ కార్యదర్శిగా రామ్ చరణ్, కమిటీ సభ్యులు అభిషేక్, మురళి, అరవింద్, హరీష్, విష్ణు, వసంత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కై కాంగ్రెస్ నాయకుల ప్రచారం

కమలాపూర్, ప్రభాత వార్త:



బుధవారం కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపు కోసం ఓటర్ల నుండి మద్దతు కోరుతూ కమలాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేశారు. కరీంనగర్ - అదిలాబాద్ - నిజామాబాద్ - మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఉటుకూరి నరేందర్ రెడ్డి గెలుపు కోసం కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పట్ట భద్రుల ఓటర్ల ఇంటి వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. నరేందర్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని ప్రోత్సహించి తమ ఓట్లను తనకు అనుకూలంగా వేయమని కోరారు. ఇట్టి ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తడక శ్రీకాంత్, విష్ణుదాసు వంశీధరావు, శనిగరపు రమేష్, పుల్ల సునీల్, వైనాల సుభాష్, మాట్ల రాజేష్, శనిగరపు దినేష్, పుల్ల సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి వేడుకలు

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతిని పురస్కరించుకుని వారి విగ్రహానికి ఆరె కుల సంఘం నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులు



అర్పించారు. ఆరె కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కుసుంబా కమలాకర్, తిమ్మాపురం సత్తయ్య, మాంజేటి శ్రీనివాస్, కుసుంబా శేఖర్, తిరుపతి, సత్తయ్య, మహేందర్, రాజు, ప్రతాపరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆరె కుల సంఘం నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాలికపై అత్యాచారం కేసులో వ్యక్తికి 20 ఏళ్ల కారాగార శిక్ష

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల మండలం లో 2021 సంవత్సరంలో మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడ్డ కేసులో నారాయణ అనే వ్యక్తికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష ,1 వేయి రూపాయల జరిమానా తో పాటు బాధిత బాలికకు రెండు లక్షల పరిహారం చెల్లించాలని బుధవారం జగిత్యాల ఫాస్ట్ ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ స్పెషల్ జడ్జి తీర్పు ఇచ్చినట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ విలేకరులకు తెలిపారు, ఇట్టి కేసులో వాదోపవాదాలు విన్న అనంతరం ముద్దాయి నారాయణకు శిక్ష విధించడం జరిగిందని తెలిపారు,

## జిల్లా సైన్స్ మ్యూజియంను సందర్శించిన విద్యార్థులు

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోనిఆర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు. జిల్లా కేంద్రంలోని సైన్స్ మ్యూజియంలో సందర్శించారు గత కొద్ది కాలంగా మూతపడిన ఈ మ్యూజియం జిల్లా కలెక్టర్ పమేల సత్పతి ప్రత్యేక చొరవతో పూర్వరూపం దాల్చుకుంది ఈ నేపథ్యంలో ఆర్నకొండ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఈ మ్యూజియాన్ని సందర్శించారు విద్యార్థులుఉత్సుకతో, ఆసక్తితో వైజ్ఞాని కేంద్రంలో ఉన్నటువంటి అన్ని ప్రదర్శనలను తిలకించారు, కగోళశాస్త్రంలోని ప్లానిటోరియం విద్యార్థులను ఎంతో ఆకర్షించింది. పాఠశాల విద్యార్థుల వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారిశ్రీనివాస్ దీక్షిత్, రాజమోళి, హరిత, శ్రీకాంత్ ఉమారాణిలు సందర్శించారు

# కమనీయం రమణీయం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

## భారీగా తరలివచ్చిన భక్తజన సందోహం

చందుర్తి ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త):



చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో వెలిసిన స్వయంభు పద్మావతి, శ్రీగోదాదేవి వెంకటేశ్వర స్వామి కళ్యాణం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది . ప్రతి సంవత్సరం ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తారు, ఈసందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే హోమం కార్యక్రమాన్ని నిర్వహించారు, భక్తులు స్వామివారిని దర్శించుకు నేందుకు ఉదయం నుంచి ఆలయంలో భక్తులు బారులు తీరారు. మండలంలోని మర్రిగడ్డ, నర్సింగాపూర్, అనంత పల్లి, తిమ్మాపూర్, చందుర్తి, మల్యాల తదితర గ్రామాల నుంచి కాకుండా భక్తులు వేములవాడ, కరీంనగర్ పట్టణాల నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి కళ్యాణం ఉదయం 11 గంటలకు వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య జరిగింది, సాయంత్రం నాలుగు గంటల వరకు ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. మహిళలు భక్తులు దేవాలయ ఆవరణలో ఉన్న పుట్టకు పూజలు చేశారు. జాతరకు విచ్చేసిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ శాశ్వత చైర్మన్ జేపీ రావు, దేవాలయ పాలకవర్గ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు చేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు, అలాగే బిఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, నాయకులు నాగం కుమార్, చింతపంటి రామస్వామి, చిలక పెంటయ్య, లింగారెడ్డి, ముస్కు ముకుంద రెడ్డి, బానాల రవీందర్ రెడ్డి,గోట్టే ప్రభాకర్,మ్యాకల ఎల్లయ్య తదితరులు ఆలయంలో పూజలు నిర్వహించారు.ఆలయ శాశ్వత చైర్మన్ జేపీ రావు, ఆలయ కమిటీ సభ్యులు అనిల్ రావు, పుల్కం మోహన్,నక్క లక్ష్మణ్, తిరుపతి, బాబు, , రవి, శ్రీనివాస్, అనంత రెడ్డి, నరేష్, అనిల్, భాస్కర్ రెడ్డి, నీరటి శ్రీనివాస్, శంకర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ సిద్ధోగం

చందుర్తి : ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:

చందుర్తి మండలం సనుగుల గ్రామంలో బుధవారం ఎల్లమ్మ సిద్ధోగం వేడుకలు ఘనంగా జరిగాయి, ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎల్లమ్మ సిద్ధోగం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది, సోమవారం పోచమ్మ బోనాలు, మంగళవారం ఎల్లమ్మ బోనాలు, బుధవారం జాతర కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఎల్లమ్మ తల్లిని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, అలాగే బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగం కుమార్, పొద్దుపొడుపు లింగారెడ్డి, ముస్కు ముకుంద రెడ్డి, మాజీ సర్పంచ్ లింగం పల్లి కర్ణాకర్ పూజలు నిర్వహించారు,గౌడ సంఘం నాయకులు బొల్లిపెల్లి నాగయ్య, ఎగోళం శ్రీనివాస్, జవాజి నాగరాజు, బొల్లిపెల్లి చిరంజీవి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజి జయంతి వేడుకలు

చందుర్తి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రంతో పాటు ఎన్గల్, తిమ్మాపూర్, మల్యాల, కిష్టంపేట, జోగాపూర్ తదితర గ్రామాల్లో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. చందుర్తి మండల కేంద్రంలో బిజెపి నాయకులు, ఎనగల్, మల్యాలలో బిజెపి, ఛత్రపతి శివాజి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో శివాజి, విగ్రహంకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఆయన సేవలను గుర్తించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగం కుమార్,బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సిరికొండ శ్రీనివాస్, బిజెపి నియోజక వర్గ కన్వీనర్ మర్త సత యయ్య, మండల బిజెపి అధ్యక్షుడు మొకిలె విజేందర్, పోంచేట్టి రాకేష్ మర్త రాజు,గుగ్గిల సాగర్, చిలుముల హన్మయ్యవారి, పోంచేట్టిఖి వెంకటేష్, రాంమోహన్‌రావు, లోకోజు సతీష్, పాటి సుధాకర్, సాయికృష్ణ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ 15 రోజుల హుండీ ఆదాయం లెక్కింపు

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

బుధవారం వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాలయం హుండీ లెక్కింపు జరిగింది. ఈ సందర్భంగా రూ.1 కోటి 69 లక్షల 76 వేల 867 రూపాయలు (1,69,76,867 రూపాయలు) హుండీ ఆదాయం లభించింది. అందులో బంగారం 116 గ్రాములు, వెండి 09 కిలోల 800 గ్రాములు వచ్చింది. ఈ హుండీ లెక్కింపు నందు కార్యనిర్వహణాధికారి వినోద్, ఏసీ కార్యాలయ పరిశీలకులు సత్యనారాయణ, ఏఈఓ లు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ఎస్పీఎఫ్, హోమ్ గార్డు సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చూశారు. ఇట్టి హుండీ కౌంటింగ్ నందు శ్రీ శివ రామకృష్ణ భజన మండలి సేవా పాల్గొన్నారు.

## శంభులింగేశ్వర స్వామి జాతరకు విరాళం అందజేత

రుద్రంగి, ప్రభాత వార్త:

రుద్రంగి మండలం మానాల గ్రామంలోని శంభులింగేశ్వర స్వామి ఆలయంలో జాతరకు గ్రామానికి చెందిన యాసోజి రాజేశ్వర్ స్రవంతి దంపతులు 1 లక్ష రూపాయల విరాళం అందజేశారని ఆలయ కమిటీ సభ్యులు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మానాల గ్రామంలోని శంభులింగేశ్వర స్వామి ఆలయంలో జాతర మహోత్సవంలో అన్నదాన కార్యక్రమానికి యాసోజి రాజేశ్వర్ స్రవంతిలు 1 లక్ష రూపాయ లవిరాళం అందజేశారని వారి కుటుంబ సభ్యులకు స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకోడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తూం జలపతి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పోషక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం.

రుద్రంగి, ప్రభాత వార్త:



రుద్రంగిలో అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల వివరాలు అడిగి తెలుసుకుంటున్న జిల్లా సంక్షేమ అధికారి. పోషక విలువలు కలిగిన ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మిరాజం అన్నారు. బుధవారం రుద్రంగి మండలం దేగావతండా, వీరునితండా, అడ్డ బోర్ తండా, మానాల, బడితండా గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో ఐసీడీఎస్ సూపర్వైజర్ మమతతో కలిసి జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మిరాజం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల హాజరు, గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న ఆహార పదార్థాలు పరిశీలించడం జరిగిందన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు మెరుగైన సేవలు అందించాలని అంగన్వాడీ ఉపాధ్యాయులకు సూచించారు. తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా అందిస్తున్న పాలు, గుడ్లు, పోషక ఆహారంను తీసుకొని అంగన్వాడీల సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రి నేపథ్యంలో ముమ్మర ఏర్పాట్లు

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

వేములవాడ రాజన్న ఆలయ పరిసర ప్రాంతాల్లో మహాశివరాత్రి జాతర నేపథ్యంలో అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ పార్కింగ్ ప్రాంతంలో శివార్చన, ప్రత్యేక క్యూలైన్స్, ధర్మగుండం సమీపంలో అభివృద్ధి పనులు బుధవారం చేపట్టారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే సామాన్య భక్తులకు వేగంగా దర్శనమయ్యే విధంగా కృషి చేస్తున్నామని ఆలయ అధికారులు చెబుతున్నారు. అందరి సహకారంతో విజయవంతం చేస్తామన్నారు. కమాన్స్, గోపురాలకు విద్యుత్ దీపాలు, పార్కింగ్ ఏరియాలో సైన్ బోర్డ్స్ పనులను ఈఈ రాజేష్ పరిశీలించారు. వారి వెంట డిఈ మైపాల్ రెడ్డి, ఏఈ రామ్ కిషన్ ఉన్నారు.

# వేములవాడ వార్త



## నేటి యువతకు ఆదర్శప్రాయుడు ఛత్రపతి శివాజీ

### -ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### - చత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న ప్రభుత్వ విప్

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



నేటి యువతకు ఆదర్శప్రాయుడు ఛత్రపతి శివాజీ అని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఛత్రపతి శివాజీ జయంతిని పురస్క రించుకొని బుధవారం వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచ గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించి ఆరేపల్లి గ్రామంలో, రూరల్ మండలం జయవరం, వేములవాడ పట్టణ పరిధిలోని అయ్యోరు పల్లిలో చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ జీవితం అందరికీ ఆదర్శప్రాయనీ ,ఆనాడు జరుగుతున్న అణచివేతకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప పోరాట యోధులు చత్రపతి శివాజీ అని అన్నారు...ఛత్రపతి శివాజీ చిన్న నాటి నుంచి మొదటి గురువు అయిన తల్లి ద్వారా దేశభక్తి, ధైర్యసహసాలు ప్రజలపై భక్తిభావం పెంపొందించు కున్నాడన్నారు. అంతేకాకుండా విలు విద్యలు,యుద్ధ నైపుణ్యాలు, ఆధ్యాత్మిక చింతన, రాజనీతి. సామాజిక సమానత్వంలో శివాజీకి ఎవరూ సాటిరారన్నారు. నేటి యువత శివాజీని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.

## సరియైన అనుమతి పత్రాలతో ఇసుక తరలించాలి

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



వేములవాడలో ఇసుక ట్రాక్టర్లను ఆపి అనుమతి పత్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

వేములవాడ రూరల్ ప్రభాతవార్త :

ప్రభుత్వ ఇసుక రీచ్ ల నుంచి అన్ని పత్రాలను వెంట పెట్టుకొని ఇసుకను తరలించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. వేములవాడ లో ఇసుక తరలిస్తున్న ఓ ట్రాక్టర్ ను ఆపి వే బిల్లు, డ్రైవింగ్ లైసెన్స్ ఇతర పత్రాలను తనిఖీ చేశారు. అక్రమంగా ఇసుక తరలించే వాహనాలు సీజ్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇసుక తరలించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మహేష్ కుమార్, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# అతివలకు అండగా రేండ్ల దంపతులు..

## ఆర్.ఎస్.కే ఆపన్న హస్తం ఆలోచన విధానం బేష్

రామగిరి ప్రభాతవార్త:



మంశలు ఒకరి మీద ఆధారపడకుండా,వారు సొంతంగా ఆర్థికాభివృద్ధి మెరుగుపరచుకోవడానికి కల్వచర్ల గ్రామస్తులు రేండ్ల శారద కుమారస్వామి దంపతులు ఒక గొప్ప ఆలోచనకు శ్రీకారం చుట్టారు. గ్రామంలోని 300 మంది మహిళలను నాలుగు బ్యాచులుగా చేసి గత కొంతకాలం నుండి ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరం ఏర్పాటు చేసి అనుభవజ్ఞులైన నిపుణురాళ్లతో శిక్షణ ఇప్పించారు. కావలసిన కుట్టు మిషన్లు,కత్తెరలు,జాకెట్ పీసులు, కుట్టడానికి సామాగ్రి,కుర్చీలు తదితర సొంత ఖర్చులతో లక్షలు వెచ్చించి ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని నడిపిస్తున్న రేండ్ల దంపతులను పలువురు మెచ్చుకుంటున్నారు.శిక్షణ పూర్తయిన మహిళలకు బుధవారం రోజు నుండి నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణ అనంతరం పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు అందజేస్తున్నారు.ఈ ఒకరోజు శిక్షణ తీసుకొని సర్టిఫికెట్లు పొందడం కోసం ప్రతి ఒక్క మహిళ 1250 రూపాయలు వెచ్చించాల్సి ఉంటుంది.అంటే దాదాపు 300 మందికి కూడా రేండ్ల దంపతులే డబ్బులు చెల్లించి ఎంతో పేరుగాంచిన ఎన్.ఎ.సి సంస్థ ద్వారా సర్టిఫికెట్లు అందిస్తున్నారు.ప్రతిరోజు కూడా శిక్షణ తీసుకొని పరీక్షలు రాస్తున్న మహిళలకు ఆర్.ఎస్. కె ఆపన్న హస్తం ఆధ్వర్యంలో ఉచిత భోజనం సదుపాయం కల్పిస్తున్నారు.ఈ క్రమంలో బుధవారం నిర్వహించిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరం లో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు రోజుకు 15 మంది చొప్పున 300 మందికి పరీక్ష నిర్వహించి సర్టిఫికెట్లు అందజేయనున్నారు.ఈ సందర్భంగా ఎన్.ఎ.సి ఏ.డి రమేష్ మాట్లాడుతూ కల్వచర్ల గ్రామంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమన్నారు. ఆర్.ఎస్.కె ఆపన్న హస్తం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణ శిబిరంలో పాల్గొన్న 300 మంది మహిళలకు ఇద్దరు నిపుణురాల్లచే శిక్షణ ఇచ్చి,ఒక పూట భోజనం పెట్టడమే కాకుండా,ప్రతి ఒక్క మహిళకు సర్టిఫికెట్ల కోసం1250 చొప్పున 300 మందికి చెల్లించి,దుస్తులు కుట్టడానికి కత్తెరతో పాటు కిట్లును అందజేయడం అభినందనీ యమన్నారు. ఉచిత శిక్షణ తీసుకున్న మహిళలకు ఎంతో లాభదాయకమని,అందుకు ప్రతి ఒక్కరూ పక్కాగా కుట్టు మిషన్ శిక్షణ పొందాలని,శిక్షణ పొందిన అనంతరం మహిళలు స్వయంకృషితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, స్థానికంగా కుట్టు మిషన్ కు సంబంధించి ఒక కంపెనీని ఏర్పాటు చేసి అందులో మహిళలకు ఉద్యోగాలు కల్పించాలనే రేండ్ల శారద కుమారస్వామి దంపతుల ఆలోచన గొప్పదన్నారు.ప్రతి ఒక్క మహిళా ఏదో ఒక నైపుణ్యాన్ని కలిగి ఉండి స్వతహాగా ఎదగడం అనేది చాలా ముఖ్యమని అందుకు ప్రతి ఒక్క మహిళా కుట్టు మిషన్ శిక్షణను పూర్తి స్థాయిలో నేర్చుకొని స్వంతంగా ఉపాధి పొందుతూ కుటుంబంలో సమాజంలో మంచి వ్యాపారులుగా పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.ఈ సర్టిఫికెట్స్ ప్రతి మహిళకు కుట్టు మిషన్ కు సంబంధించి ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం, ప్రభుత్వ ,ప్రైవేటు కంపెనీల్లో, మహిళలు ఒక కార్పొరేట్ యూనిట్ ఏర్పాటు చేసుకొని స్వయంగా జీవనోపాధిని కల్పించుకోవడానికి, అంతేకాకుండా బ్యాంకు రుణాలు కూడా తీసుకోవడానికి అవకాశం ఉంటుందని తెలుపుతూ ఇలా వివిధ రంగాల్లో అభివృద్ధి చెందడానికి ప్రతి ఒక్కరూ కుట్టు మిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం శిక్షణ నిపుణులతో, మహిళలతో మాట్లాడి పలు వివరాలను అడిగి తెలుసుకొని తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎ.సి ఇన్స్ట్రక్టర్ సబిత,లయన్స్ క్లబ్ పెద్దపల్లి మాజీ అధ్యక్షులు కే శ్రీనివాస్, శిక్షణ నిపుణురాలు శ్యామల స్వప్న,కే కవిత, శిక్షణ పొందుతున్న మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### రేండ్ల దంపతుల ప్రోత్సాహానికి కృతజ్ఞతలు

-బి మోనిక, కల్వచర్ల



ఎంత ఉన్నా పదిమందికి ఎంతోకొంత సహాయం చేయడానికి ముందుకు రాని ఈ రోజుల్లో, ఎలాంటి స్వార్థం లేకుండా వారు కష్టపడ్డ వాటిలో నుండి తమకు చేతనైన విధంగా పదిమందికి సహాయం చేయాలనే రేండ్ల దంపతుల మంచి మనసుకు ధన్యవాదాలు.ఉచిత కుట్టుమిషన్ శిక్షణ మాకు ఎంతగానో అవసరం పడుతుంది.

### గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు

-ప్రియాంక, కల్వచర్ల



రేండ్ల శారద కుమార స్వామి దంపతులు గత కొన్ని సంవత్సరాల నుండి గ్రామం లో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. నిరుద్యోగ మహిళలను దృష్టిలో పెట్టుకొని మహిళలు సొంతంగా డబ్బులు సంపాదించు కోవాలనే ఆలోచనతో ఉచిత కుట్టు మిషన్ శిబిరం ఏర్పాటు చేసి మమ్మల్ని ప్రయోజకుల్ని చేయడం అభినందనీయం.

### ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరం ద్వారా 300 మంది మహిళలకి శిక్షణ ఇప్పించాం

-కుట్టు మిషన్ నిపుణురాలు శ్యామల స్వప్న, కల్వచర్ల



ఎస్ కె ఆపన్న హస్తం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరంలో దాదాపు 300 మంది మహిళలకు శిక్షణ ఇవ్వడం జరిగింది.ఎన్ ఏ సి ఆధ్వర్యంలో సర్టిఫికెట్స్ అందజేయడం తమకెంతో ఉపయోగపడుతుంది.గ్రామంలో ఇప్పటికే అనేక సేవ,సామాజిక కార్యక్రమాలు చేస్తున్న రేండ్ల దంపతులు రానున్న రోజుల్లో ఉన్నత పదవులు అలంకరించి మరిన్ని మంచి పనులు చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలవాలని కోరుకుంటున్నాము.

# మంథని వార్త

## మాజీ ఉప సర్పంచ్‌ను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

మంథని ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ నాయకుడు మంథని మాజీ ఉపసర్పంచ్ హైకోర్టు న్యాయవాది ఇనుముల సతీష్ సతీష్ ను బుధవారం మండల కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఇటీవల సతీష్ తండ్రి ఇనుముల.శంకరయ్య అకాల మరణం చెందగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పక్షాన సతీష్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ అధ్యక్షుడు మాజీ సర్పంచులు అయిలి శ్రీనివాస్, కొత్త శ్రీనివాస్, వేల్పుల రాజు, ఎరుకల మధు తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

బుగ్గారం ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం హిందూ సేన ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి ర్యాలీ ఘనంగా జరిగింది. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ఛత్రపతి శివాజీ భారీ చిత్ర పటంతో ఊరేగింపు జరిపారు. ఈ సందర్భంగా యువత ఛత్రపతి చరిత్ర మండల ప్రజలకు వివరించారు. పట్టణ నడి బొడ్డున ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని నిలుపాలని నిర్ణయించారు. త్వరలో కమిటీ ఎన్నిక కూడా నిర్వహించ నున్నారు

# ఘనంగా ఛత్రపతి శివాజీ 395వ జయంతి వేడుకలు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని పాపయ్యపల్లి, మడిపల్లి గ్రామాల్లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను గ్రామ అధ్యక్షుడు మోకిడి రాములు ఆరె సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. గ్రామ ప్రధాన కూడలిలో ఉన్న ఛత్రపతి శివాజీ మహా రాజ్ విగ్రహానికి పాలాభి షేకం చేసి పూల మాల వేసి కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. మడిపల్లి గ్రామంలో ఆరే సంక్షేమ సంఘం నాయకులు జెండా ఆవిష్కరించి ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహి చారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా అధరసండి నాగేశ్వర్ రావు పాల్గొన్నారు. అనంతరం ఆరె సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించాలనే తన అన్వేషణకు నాంది పలికారు. తన వినూత్న సైనిక వ్యూహాలకు, ముఖ్యంగా గెరిల్లా యుద్ధానికి ప్రసిద్ధి చెందిన శివాజీ, రాయ్‌గఢ్, సింహగఢ్, పురంధరతో సహ అనేక కీలక కోటలను స్వాధీనం చేసుకున్నాడని, పశ్చిమ భారతదేశం అంతటా తన ప్రభావాన్ని విస్తరించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి, వర్ధంతి వేడుకలు అధికారికంగా నిర్వహించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో తాజా, మాజీ సర్పంచ్ వజ్జపల్లి ఆగయ్య, ఉపాధ్యక్షులు చంద్రమౌళి, కమిటి సభ్యులు రాకేష్, సురేష్, నాగరాజు, బాబురావు, చంద్రం, ఆలయ చైర్మన్ గొంది శ్రీనివాస్, రాజు, పరికెల శ్యామ్ రావు, బాధరగాని నాగరాజు, బాధరగాని రాజేందర్, వీరన్న, ఆరెకుల బంధువులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## లింగంపేటలో కోళ్ల మృత్యువాత

### - మండలంలో బర్డ్ ఫ్లూ కలకలం?

చందుర్తి. ఫిబ్రవరి 19 ప్రభాత వార్త:

చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో రమేష్ రావు అనే 14 ఏళ్లుగా కోళ్ల ఫారం తో జీవనోపాధి పొందుతున్నాడు. రైతుకు చెందిన కోళ్ల వారం క్రితం ఫామ్‌లో మూడు రోజుల వ్యవధిలో 2500 కోళ్లు మృత్యువాత పడ్డాయి. వారం రోజుల క్రితం రైతు రమేష్ రావు రోజు మాదిరిగానే కోళ్ల ఫారం కు వెళ్లి చూడగా వందల సంఖ్యలో కోళ్లు మృతి చెంది కనిపించాయి. దీంతో వాటిని ట్రాక్టర్ లో తీసుకెళ్లి గ్రామానికి దూరంగా పడేసినట్లు పేర్కొన్నారు. 35 రోజుల వ్యవధిలో కోళ్లు మొత్తం మృతి చెందడంతో నాలుగు లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లినట్లు రైతు వాపోయాడు. మండలంలోని ఇతర గ్రామంలో కూడా కొన్ని కోళ్ల ఫామ్ లో కూడా కోళ్ల మృతి చెందినట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. భారీ స్థాయిలో కోళ్లు చనిపోతుండడంతో ఇవి బర్డ్ ఫ్లూ కారణంగా చనిపోతున్నట్లు భావిస్తున్నారు.





# చత్రపతి శివాజీ నేటి యువతకు ఆదర్శం

- ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ మహోత్సవం
-అంబరాన్ని తాకిన సంబరం

ఎండపల్లి,ప్రభాతవార్త:



మండలంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ మహోత్సవం, అట్టహాసంగా జరిగి, యువతలో సంబరాలు అంబరాన్ని తాకాయి, మండలంలోని గుల్లకోట లో ఛత్రపతి శివాజీ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని జయంతి సందర్భంగా బుధవారం రోజున నూతన గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో శివాజీ మహారాజ్ కి జై అంటూ యువత నినాదాలతో హోరెత్తించగా ,విగ్రహ దాత తాజా మాజీ సర్పంచ్ పొన్నం స్వరూప భర్త తిరుపతి, దాతలు సాన రామకృష్ణారెడ్డి, జల్లెళ్ల కొమురయ్య, ఛత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ కమిటీ అధ్యక్షులు మడ్డి మహేష్ చేతుల మీదుగా ఘంగా ఆవిష్కరించారు, అనంతరం వారు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ సేవలు నేటి యువతకు ఆదర్శం అని,ప్రజల కోసమే ప్రభువు అన్న సూత్రం పాటించి, వ్యక్తిగత విలాసాలకు ఎటువంటి వ్యయం చేయక ప్రజల సంక్షేమం కోసమే పాటు పడ్డాడు.నిస్వార్థంగా ప్రజలకు సేవచేయడం,తాను చేస్తున్న పనిపట్ల అంకిత భావం, మచ్చలేని వ్యక్తిత్వం ఆయన అనుచరులకు, ప్రజలకు ఆదర్శంగా నిలిచాయని, భారతదేశాన్ని ఎందరో రాజులో ఏలినప్పటికీ ఈ లక్షణాలే శివాజీని గొప్పరాజుగా చేసాయి అని తెలిపారు,అలాగే గత కొన్ని నెలలుగా ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి కృషి చేసిన కమిటీ అధ్యక్షులు మడ్డి మహేష్ ,సభ్యులకు దాతలకు ప్రత్యక్షంగా పరోక్షంగా ఈ కార్యక్రమంలో పాలు పంచుకున్న ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు, అనంతరం సాన రామకృష్ణా రెడ్డి అన్న సంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు,కాగా ఈ సందర్భంగా కార్యక్రమంలో పాలు పంచుకున్న విగ్రహ దాతలు,దాతలకు కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు,ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,వివిధ పార్టీల నాయకులు నేతలు,యువకులు అభిమానులు పాల్గొన్నారు అలాగే మండలంలోని పలు గ్రామాల్లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా పలు గ్రామాల్లో బైక్ ర్యాలీ నిర్వహించి ఘనంగా నివాళి అర్పించారు.

## కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని విప్ ప్రచారం

పెగడపల్లి, ప్రభాతవార్త :



మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరు లక్ష్మణ్ కుమార్ బుధవారం బత్కేపల్లి గ్రామంలో పట్టబదుల దగ్గరికి వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి నీ గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్రరాములగౌడ్ ,నాయకులు తాటిపర్తి శోభారాణి ,ప్రభాకర్ రెడ్డి, కృష్ణ హరి, సుధీర్, కడారి తిరుపతి, చెట్ల కిషన్ బందారు శ్రీనివాస్ మందపల్లి అమరేందర్, సురకంటి సత్తిరెడ్డి, పురుషోత్తం ,అనిల్ గౌడ్, శ్రీరామ్ అంజయ్య, గర్వంద రమేష్ గౌడ్, పెయ్యాల రాజు, రాజేందర్ రెడ్డి కార్యకర్తలు ఆల్ ఫోర్స్ ప్రిన్సిపల్ గోలి రాజశేఖర్ రెడ్డి ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## వీర్నపల్లిలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

వీర్నపల్లి ప్రభాత వార్త:



వీర్నపల్లి మండల కేంద్రంలో మొఘల్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ధైర్యశాలి హైందవ సామ్రాజ్య స్థాపనకు ధర్మ రక్షణకు శక్తి యుక్తులతో పోరాడిన యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఛత్రపతి శివాజీ యువసైన్యం సభ్యులు మాడుగుల లింబద్రి, మాలోత్ లక్పతి నాయక్, పిట్ల నాగరాజు, బందారి మహేష్, లక్ష్మిరాజాం, భట్టు పిర్యా నాయక్, బానోత్ శ్రీనివాస్ నాయక్, బోద వెంకటేష్, బోద ప్రవీణ్, పిట్ల ఖాజీబాబు, నారాయణ, బానోత్ తిరుపతి నాయక్, బానోత్ రాజు నాయక్, మనల చందు, రాకేష్ తదితరులు పాల్గొని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది

## ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

ఇల్లంతకుంట , ప్రభాతవార్త:



మండలంలోని కంది కట్కూరు , అనంతగిరి గ్రామాల్లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను బుధవారం యువకులు ఘనంగా నిర్వ హించారు . పలువురు యువకులు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ దేశానికి చేసిన సేవలు మరువలేని వన్నారు . శివాజీ దేశ యువతకు ఆదర్శ ప్రాయుడని కొనియాడారు . ఆయన అడుగుజాడల్లో అందరూ నడవాలని కోరారు . యువత దేశ సేవకు అంకితం కావాలని సూచించారు .ఈ కార్యక్రమంలో యువకులు ఆంజనేయులు , ప్రశాంత్ , రాకేష్ ,నాగరాజు ,రేవంత్ , అజయ్ తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

- దారి పొడవునా శోభాయాత్ర

గంభీరావుపేట, ప్రభాతవార్త:



చత్రపతి శివాజీ జయంతి వేడుకలు బుధవారం రాత్రి గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. శ్రీ సీతారామస్వామి ఆలయం నుండి మొదలుకొని చత్రపతి శివాజీ విగ్రహాన్ని గ్రామంలోని పురవీధులగుండా ఊరేగించారు. దారి పొడవునా నినాదాలతో శోభాయాత్ర నిర్వహించారు. హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో ఛత్రపతి శివాజీ జీవితం అందరికీ ఆదర్శప్రాయం అన్నారు. అణచివేతకు వ్యతిరేకంగా పోరాటం చేసిన చత్రపతి గొప్ప పోరాట యోధులని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆయన మార్గంలో కొనసాగాలని కోరారు. కార్యక్రమంలో హిందూ వాహిని సభ్యులు గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారథి శర్మ, చేపూరి శ్యామ్, గడ్డమీద ప్రసాద్ రెడ్డి, కలకుంట్ల కిషన్ రావు, మంగలి సాయికుమార్, దేశెట్టి రాజశేఖర్, సతీష్, గుర్రం ప్రవీణ్, గొల్లపల్లి నరేష్, వందిరి సంజీవ్ గౌడ్, ప్రసాద్ రావు, తో పటు హిందూ ఐక్యవేదిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు. శోబయాత్ర పురస్కరించుకొని స్థానిక ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

# ధర్మపురి వార్త

## అంబటి మల్లన్న సేవలో ప్రభుత్వ విప్ అడ్లూరి

ఎండపల్లి ప్రభాత వార్త:



మండలం లోని మారేడు పల్లి గ్రామంలో నిర్వహిస్తున్న అంబటి మల్లన్న జాతర మహోత్సవం లో బుధవారం రోజున ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రాగా ఆలయ కమిటీ సభ్యులు ,ఘన స్వాగతం పలికారు అనంతరం స్వామి వారి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండా టీ గోపిక జితేందర్ రెడ్డి, పీసీసీ కార్యవర్గ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలెందర్ రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

ధర్మపురి ప్రభాతవార్త:



ధర్మపురి హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకల్ని ధర్మపురి పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీలకతీతంగా యువకులు స్థానిక శివాజీ విగ్రహం వద్దకు చేరుకొని విగ్రహానికి పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చత్రపతి శివాజీ గొప్ప వీరుడని, హిందు వుల ఐక్యత కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు. దేశ రక్షణ కోసం పోరాటం చేసిన మహానీ యుడని , ఆయన అడుగుజాడల్లో నడుచు ోవాలని సూచించారు. అనంతరం వందలాది మంది యువకులు స్థానికంగా పలు వీధుల్లో ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు.

## ఇల్లంతకుంటలో దుమ్ము లేపుతున్న రోడ్లు

ఇల్లంతకుంట , ప్రభాతవార్త:



పేరుకు మాత్రమే మండల కేంద్రం . ఏండ్లు గడిచిన అభివృద్ధి శూన్యం . పట్టించుకునే నాధుడు కరువు .ప్రజల ఉద్యమాలకు స్పందించి గత ప్రభుత్వం రోడ్ల విస్తరణ పనులు చేపట్టి , అర్ధాంతరంగా వదిలి పెట్టారు అప్పటి నాయకులు అధికారులు .రోడ్ల విస్తరణ పనులు చేపట్టి ఉన్న రోడ్డు మధ్యలో డివైడర్ నిర్మించారు .తూతూ మంత్రంగా కోట్ల రూపాయల ఖర్చుతో హైమాస్ వీధి దీపాలు కూడా అమర్చారు .రోడ్డు విస్తరణ ఆగి పోవడముతో మధ్యలో వేసిన డివైడర్ వల్ల రోడ్డు ఇరుకు కావడముతో ప్రజలు ,వాహన దారులు తీవ్ర ఇబ్బంది పడుతున్న అధికారులు మాత్రం నిద్ర నుండి తెరుకోవడం లేదు . సీసీ రోడ్డుపై మట్టి పేరు కోవడముతో గ్రామ ప్రజలు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దుమ్ముతో అనారోగ్యం బారినపడే అవకాశం ఉన్నందున రోడ్లను శుభ్రం చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు .

# ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలి

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత కార్యాలయంలో రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు అవసరమైన మొత్తం వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, టార్పాలిన్ కవర్లు మరోసారి వినియోగిం చేందుకు గల అవకాశాలను పరిశీలించాలని, మనకు అవస రమైన వసతుల ఇండెంట్ పక్కగా నమోదు చేయాలని అన్నారు. టార్పాలిన్ కవర్లు, గని బ్యాగులు వేయింగ్ యంత్రాలు, తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు వినియోగించు కునేందుకు అందుబాటులోఎన్ని ఉన్నాయో నివేదిక అందిం చాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. యాసంగి కోతలకు ముందే హార్వెస్టర్లతో సమావేశం నిర్వహించి సమగ్ర కోతల ప్రణాళిక తయారు చేయాలని అన్నారు. హార్వెస్టర్లు అవసరమైన జాగ్రత్తలు పాటించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.దాన్యం కేంద్రముల వద్ద అవసరమైన అన్ని వసతులు పకడ్బందీగా ఉండేలా కార్యాచరణ తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న మిల్లర్ల బిల్డింగ్ కెపాసిటీ పెంచాలని, మిల్లింగ్ సామర్థం మేరకు నిర్దేశిత సమయంలో భారత ఆహార సంస్థకు సరఫరా పూర్తి చేయాలని అన్నారు. ప్రతిరోజు కనీసం 16 గంటల వరకు మిల్లింగ్ జరిగేలా చూడాలని అన్నారు. రైస్ మిల్లుల వద్ద ఉన్న స్టాక్ ను తనిఖీ చేయాలని, అక్రమ దాన్యం రవాణాను అడ్డుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి రైస్ మిల్లర్ బ్యాంక్ గ్యారెంటీ సమర్పించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. 202223 రబీ రైస్ వేలం వేసేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఖరీఫ్ 202324 సిఎంఆర్ ఎస్ డెలివరీ పెండింగ్ లేకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి, డి.ఎం. సివిల్ సప్లై అధికారులు రజిత, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో.. బిజెపి విజయం ఖాయం

**-ఎంపి ఈటల రాజేందర్**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:





తెలంగాణ రాష్ట్రంలో ఇక నుండి ఎక్కడ ఏ ఎన్నికలు జరిగిన విజయం సాధించేది భారతీయ జనతా పార్టీనేని, పార్టీపై ప్రజలకు పూర్తిస్థాయిలో విశ్వాసం పెరిగిందని, దానికి కొద్ది రోజుల్లో జరిగబోయే కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలే నిదర్శనమవుతాయని బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి కొమురయ్యలు గెలిచి తీరుతారని రాష్ట్ర మాజీ మంత్రి, ప్రస్తుత మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ జోస్యం చెప్పారు. బుధవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజక వర్గంలోని కమలాపూర్ మండలం నేరేళ్ల, శంభునిపల్లి గ్రామాలలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాలను ఈటల రాజేందర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం కమలాపూర్ మండల కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈటల రాజేందర్ వాడిగా, వేడిగా మాట్లాడారు. పట్టభద్రుల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థులను నిలబెట్టడానికి వెనుకడుగు వేసిందని, నాడు ఉద్యోగ, ఉపాధ్యాయులకు డిఏలు ఇవ్వకుండా, సకాలంలో జీతాలు ఇవ్వకుండా, ఉద్యోగ విరమణ పొందిన వారికి ఇవ్వవల్సిన సొమ్ములు ఇవ్వకుండా అనేక రకాల ఇబ్బందులకు గురి చేయడంతో, వారి ఆగ్రహానికి గురైన బిఆర్ఎస్ పార్టీ పోటీకి నిలబడే మొఖం లేక, పోటీ నుండి తప్పుకుందని ఈటల రాజేందర్ ఎద్దెవ చేసారు. బిఆర్ఎస్ పార్టీ ఇక రానున్న కాలంలో ఏకాకిగా మిలిగిపోతుందని, ఆ పార్టీకి మనుగడ లేకుండా పోతుందని ఈటల రాజేందర్ జోస్యం చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేక, మొఖం చాటేయడంతో, ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆచితూచి చిట్ట చివరకు అభ్యర్థిని ప్రకటించిందన్నారు. నేను ఒకటే చెబుతున్న.. పట్టభద్రులకు 317 జివోలో మన ఉసురు పోసుకున్న కాంగ్రెస్ పార్టీ ఇవల ఎవరు గెలిచిన మా పార్టీలోకే వస్తారని, డబ్బుతో కొనుగోలు చేయవచ్చని, ఆ పార్టీ ఎదురుచూస్తుందని ఈటల తీవ్రంగా దుయ్యబట్టారు. రాష్ట్రంలో నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం, ఉద్యోగుల సంక్షేమాన్ని కోరే వారి కోసం, ఇచ్చిన మాటకు కట్టుబడే భారతీయ పార్టీ కోసం, ఈ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించుకోవాలని ఈటల రాజేందర్ పట్టభద్రులకు విజ్ఞప్తి చేసారు. అటు దేశంలో, ఇటు రాష్ట్రంలో ఇవాళ నిరుద్యోగ యువతి, యువకులకు భారత ప్రధాని మోడి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, ఇక్కడ వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయ కుండా నిమ్మకు నిరెత్తనట్లు విస్మరిస్తుందన్నారు. 317 జివోతో పాటు అనేక సమస్యలపై కొట్లాడుతుంది.. కేవలం బిజెపి పార్టీనేనని, అందుకే మీరంత బిజెపిని ఆధారించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల పక్షాన నిరుద్యోగుల పక్షాన, ఉపాధ్యాయుల పక్షాన పోరాడేది.. అండగా నిలిచేది.. కేవలం భారతీయ జనతా పార్టీనేనని ఈటల రాజేందర్ స్పష్టం చేసారు. బిజెపి పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించుకుని తీరాలని ఆయన పట్టభద్రులకు విజ్ఞప్తి చేసారు. బిజెపి నిరుద్యోగ యువతి, యువకుల కోసం నిత్యం తపన పడేది.. మీ కోసం నూతన చట్టాలు పార్టీ, మీ అభివృద్ధిని ఆకాంక్షించే పార్టీ బిజెపి అని ఆయన తెలిపారు. ఈ రోజు బిజెపి నేతలు, కార్యకర్తలు పట్టభద్రుల ఓటర్ల ఇండ్ల వద్దకు వెళ్లి ధైర్యంతో ప్రచారం చేస్తున్నారని, ఈరోజు మోడి వల్లనే మన దేశం ప్రపంచ దేశాల ముందు గౌరవంతో ఎదుగుతుందని పట్టభద్రులు, మేదావులు ఆలోచన చేసి ఈరోజు 395వ శివాజీ మహారాజ్ వేడుకలను భారత దేశ వ్యాప్తంగా జరుపుకుంటున్నామని ఈటల రాజేందర్ పేర్కొన్నారు. గజ్వేల్ నియోజకవర్గం వర్గల్ మండలం జబ్బాపూర్ గ్రామంలో శివాజీ మహారాజ్ .జెండా ఎగురవేస్తుండగా, కరెంట్ షాక్‌కు గురై లింగ ప్రశాంత్ అనే యువకుడు మృతి చెందాడని, అలాగే మరో 10మంది యువకులు గాయపడ్డారని, వారికి చికిత్స అందిస్తున్నామని ఈటల తెలిపారు. ఇలాంటి ఘటన జరగడంతో చాలా దురదృష్టకరం అన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మడంల బిజెపి అధ్యక్షులు రాకం శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి శ్రీరాం శ్యాం, వెంకట్ రెడ్డి, రత్నాకర్, ప్రవీణ్, భూపతి, మాజీ అధ్యక్షులు కటకం అశోక్‌రెడ్డి, తుమ్మ శోభన్‌బాబు, వలిగే సాంబరావులతో పాటు పలువురు బిజెపి నేతలు పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించాలి

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**-శాత్రాజుపల్లిలోని సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయలో ఆకస్మిక తనిఖీ**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లిలోని సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాన్ని కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్, స్టోర్ రూమ్, డార్మెట్రీ, తరగతి గదులు, మెనూ చార్ట్ పరిశీలించి, ఆహార పదార్థాలను సిద్ధం చేస్తుండగా, నాణ్యతను పరిశీలించారు. సిలబస్ ఎక్కడి వరకు పూర్తయింది అనే వివరాలను ఆరా తీశారు. విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో విద్యను అభ్యసించాలని సూచించారు. అనంతరం శాత్రాజుపల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాల, అంగన్వాడీలో మధ్యాహ్న భోజనంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి అనువైన స్థలాన్ని గుర్తించాలని రెవెన్యూ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఆయన వెంట తాసిల్దార్ మహేష్ కుమార్, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తదితరులున్నారు



# అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

**- జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**



ధర్మపురి ప్రభాతవార్త:

గోదావరి తీరం నుండి ఇసుక అక్రమంగా తరలిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ హెచ్చరించారు.ధర్మపురి మండలంలోని ఆరెపెల్లి ,దమన్నపేట గ్రామాల్లో గల గోదావరి నది తీరాలను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి సందర్శించి , ఇసుక రీచ్ ప్రదేశాలను పరిశీలించారు. గోదావరి తీరం నుండి అక్రమంగా తరలిస్తున్న 4 ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. ట్రాక్టర్లలో లోడ్ చేసిన ఇసుకను ఎక్కడికి తరలిస్తున్నారని ట్రాక్టర్ డ్రైవర్లను ఆయన ప్రశ్నించారు. అలాగే ఇసుకను అక్రమంగా తరలిస్తూ బ్లాక్ మార్కెట్లో విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు ,మైనింగ్ అధికారులను ఆదేశించారు. పేదవారికి ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఇసుక రీచ్ ల వద్ద విస్తృత తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట స్థానిక తహాసిల్దార్ కృష్ణ చైతన్య, సీఐ రాం నరసింహారెడ్డి, ఎస్సై ఉదయ్ కుమార్, మైనింగ్ అధికారులు సిబ్బంది ఉన్నారు.

# బాధితుల పట్ల తక్షణం స్పందించాలి

**-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**-గంభీరావుపేట పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశించారు. ఎల్లప్పుడూ అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్లోని రికార్డులు పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కు కాల్స్ రాగానే తక్షణమే స్పందించి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని, స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటుపై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా అధికారులు, విలేజ్ పోలీస్ అధికారులు తరచు గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతూ ప్రజలకు చట్టాల పై, డయల్100, షీ టీమ్స్, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలు తదితర అంశాల మీద అవగాహన కల్పించాలని కోరారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, సిబ్బంది అందరి సహకారంతో విధులు సక్రమంగా నిర్వర్తించాలన్నారు. అప్పుడే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి, అక్రమ ఇసుక రవాణా, పిడియాస్ రైస్ అక్రమ రవాణా పై ఉక్కుపాదం మోపాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్న వారిపై నిఘా ఉంచి గంజాయి కిట్ల సహాయంతో యూరిన్ టెస్ట్ లు నిర్వహించి గంజాయి తాగే వారిని, వారికి సరఫరా చేసే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఎస్పి వెంట సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ శ్రీకాంత్ లతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.